నమస్తే తెలంగాణ

వికారాబాద్

వాతావరణం
గరిష్ఠం 29.3°
కనిష్ఠం 11.3°

శనివారం 6, జనవరి 2018 ntnews.com ntvikarabad.com పేజీలు : 16

సర్కార్ దవాఖానలను మరింత పటిష్ఠం చేసి పేదలకు ఆరోగ్యంపై భరోసా కల్పించే దిశగా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నది. ఇప్పటికే కేసీఆర్ కిట్‌లు, ఆడపిల్ల పుడితే రూ.13వేలు, మగపిల్లవాడు జన్మిస్తే రూ.12వేలు, పలు చోట్ల కొత్త భవనాల నిర్మాణం, జిల్లా దవాఖానల్లో ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లు, బ్లడ్ బ్యాంకులు, మాతాశిశు సంరక్షణ కేంద్రాలు, రాష్ట్ర వ్యాప్తంగా 40 పైగా డయాలసిస్ కేంద్రాలను ఏర్పాటు చేయగా, తాజాగా అన్ని దవాఖానాల్లో డయాగ్నస్టిక్ సెంటర్లు నెలకొల్పేందుకు చర్యలు తీసుకుంటున్నది. ఏ చిన్న రోగమొచ్చినా రోగ నిర్ధారణ పరీక్షలు చేయించాలంటూ వైద్యులు సూచించడం.. ప్రైవేటు ల్యాబ్‌లు ఇష్టానుసారంగా ధరలు నిర్ణయించి ప్రజల నుంచి రూ. వేలకు వేలు వసూలు చేయడం సాధారణమైపోయింది. ఈ పరిస్థితుల్లో పేదలపై ఆర్థిక భారం పడకుండా ఉండేందుకు సబ్‌సెంటర్ స్థాయి నుంచి బోధనా దవాఖానల వరకు అన్నింటిలో డయాగ్నోస్టిక్ సెంటర్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. టీఎస్ఎమ్మెస్ఐడీసీలో ప్రత్యేక విభాగాన్ని నెలకొల్పి ఇక్కడ ఇస్తున్న సేవలను పర్యవేక్షించనున్నారు. ఇక దేశంలోనే మొదటి సారిగా ఈ పథకాన్ని అమలు చేస్తుండగా ఇందుకు అయ్యే ఖర్చు కోసం బడ్జెట్‌ను సైతం కేటాయించినట్లు సమాచారం. ఈ సెంటర్లలో మొత్తం 58 రకాల పరీక్షలు ఉచితంగా చేయనున్నారు. అత్యంత అధునాతన పరికరాలు కొనుగోలు చేయడంతో పాటు కావాల్సిన సిబ్బందిని నియమించనుంది సర్కార్.

-పరిగి,నమస్తే తెలంగాణ

సర్కారు దవాఖానల్లో

ఉచిత పరీక్షలు



◆ డయాగ్నస్టిక్ కేంద్రాల ఏర్పాటుకు సన్నాహాలు ◆ సబ్ సెంటర్ నుంచి బోధనా దవాఖానల్లో నెలకొల్పేందుకు నిర్ణయం ◆ గ్రామీణ ప్రజలపై తగ్గనున్న ఆర్థిక భారం ◆ ప్రైవేట్‌ల్యాబ్ ల దోపిడీకి కళ్లెం.. ◆ దేశంలోనే మొదటి సారి అమలు చేసేందుకు సర్కార్ ప్రణాళికలు ◆ 58 రకాల టెస్ట్‌లకు గ్రీన్ సిగ్నల్ ◆ అధునాతనమైన పరికరాలు కొనుగోలు చేసేందుకు చర్యలు ◆ బడ్జెట్‌లో నిధులను సైతం కేటాయించిన ప్రభుత్వం ◆ హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు

2



కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న సయ్యద్ ఉమర్ జలీల్

సంక్షేమ పథకాలను

అర్హులకు అందజేస్తాం

నాకున్న అనుభవంతో జిల్లాను మరింత అభివృద్ధి చేస్తా

హరిత హారం, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ పథకాలను సమర్థ వంతంగా పూర్తి చేసేందుకు కృషి

ఫుడ్ ఇండస్ట్రీస్ నెలకొల్పేందుకు చర్యలు

కలెక్టర్‌గా సయ్యద్ ఉమర్ జలీల్ బాధ్యతల స్వీకరణ

పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికిన అధికారులు, సిబ్బంది



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలు పకడ్బందీగా అమలు చేయడంతో పాటు సరైన సమయంలో పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటానని శుక్రవారం జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన సయ్యద్ ఉమర్ జలీల్ పేర్కొన్నారు. మొదటి సారిగి కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నానని, తనకున్న అనుభవంతో అన్ని రంగాల్లో జిల్లాను అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తానని తెలిపారు.

14

పెండింగ్ పనులను

వెంటనే పూర్తి చేయాలి

- ప్రతి మండలానికి రూ.33 లక్షల నిధులు మంజూరు
- జడ్పీ చైర్‌పర్సన్ సునీతా రెడ్డి
- యాలాల మండల పరిధిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

16



సంగెంఖుర్దులో ప్రహరీని ప్రారంభించిన సునీతారెడ్డి

గ్రంథాలయాలు దేవాలయాలు

- పుస్తకాలను యువత సద్వినియోగం చేసుకోవాలి
- వికారాబాద్ ఎమ్మెల్యే బి.సంజీవరావు
- పంచాయతీల నుంచి రూ.50కోట్ల పన్ను రావాల్సి ఉంది
- జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొండల్‌రెడ్డి

2

సర్కారు దవాఖానల్లో ఉచిత పరీక్షలు

ప్రతి పీహెచ్‌సీలో ఏర్పాటు
పరీక్షలు అన్నీ ఉచితం
పేదవాడికి ఎంతో మేలు

పరిగి, నమస్తే తెలంగాణ : ఆరోగ్య తెలంగాణ సాధన లక్ష్యంగా పనిచేస్తున్న టీఆర్‌ఎస్ ప్రభుత్వం వైద్య, ఆరోగ్య శాఖలో అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టింది... ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి సర్కారు దవాఖానలను పటిష్టం చేయడం ద్వారా పేద వారికి ఉచిత వైద్యం మరింత చేరువ చేసింది... సర్కారు దవాఖానలలో ప్రసవాల సంఖ్య పెంచడం ద్వారా మాతాశిశు సంరక్షణ కోసం పలు కార్యక్రమాలు అమలు చేస్తుంది... సర్కారు దవాఖానలలో ప్రసవం జరిగితే కేసీఆర్ కిట్‌లు, ఆడపిల్ల జన్మిస్తే 13వేలు, మగపిల్లవాడు జన్మిస్తే 12వేల రూపాయలు అందజేస్తుంది...రాష్ట్ర వ్యాప్తంగా పలు సర్కారు దవాఖానలకు కొత్త భవనాల నిర్మాణం చేయడానికి నిధులు మంజూరు చేయడంతోపాటు త్వరితగతిన నిర్మాణ పనులు జరిగేలా చర్యలు తీసుకుంది...జిల్లా దవాఖానలలో ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లు, బ్లడ్ బ్యాంకులను నెలకొల్పడంతోపాటు మాతా శిశు సంరక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసింది...కిడ్నీ వ్యాధులు ఉన్నవారి కోసం రాష్ట్ర వ్యాప్తంగా 40కి పైగా డయాలసిస్ కేంద్రాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది...ప్రతి పేద వారికి ఉచితంగా అన్ని రకాల సేవలు అందించాలనే ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన సర్కారు మరో బృహత్తర కార్యక్రమాన్ని అమలు చేయాలని సంకల్పించింది. ఈ రోజులలో దగ్గు నుంచి మొదలుకుని జ్వరం, ఇతర ఏ చిన్న అనారోగ్యం కలిగినా ప్రైవేటు దవాఖానలకు వెళ్లే ముందుగా వివిధ రకాల పరీక్షలు చేయించాలని చాంతాండంత జాబితా రాసిస్తుంటారు. ముందు ఈ పరీక్షలకే వైద్యంలో సగం కంటే అధికంగా డబ్బులు ఖర్చయిన ఘటనలు ఉన్నాయి. ప్రతి వైద్యుడు ఆర్‌ఎంపీ మొదలుకుని వైద్య నిపుణుల వరకు వివిధ రకాల పరీక్షలు చేయించడం వెనకాల ఆయా డయాగ్నోస్టిక్ సెంటర్ల వారు ఇచ్చే కమీషన్‌ల కక్కుర్తి స్పష్టంగా తెలుస్తుంది. తద్వారా వేలాది రూపాయలు వివిధ రకాల పరీక్షల కోసం ఖర్చు చేయడం ద్వారా పేదలపై పెను భారం పడుతుంది. పేదలను ఈ ఆర్థిక భారం నుంచి రక్షించేందుకు టీఆర్‌ఎస్ సర్కారు ఓ చక్కటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టనుంది. సర్కారు వైద్యం మెరుగ్గా అందించడమే కాకుండా సర్కారు దవాఖానలలో వివిధ రకాలైన వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించాలని నిర్ణయించింది. గతంలో కొన్ని దవాఖానలలో ఉచితంగా రక్త పరీక్షలు, కొన్ని రకాల పరీక్షలు నిర్వహించినా సరిపోను సిబ్బంది లేకపోవడం, అనేక రకాల ఇబ్బందుల వల్ల సర్కారు దవాఖానకు వెళ్లినా వివిధ రకాల పరీక్షల కోసం ప్రైవేటు ల్యాబ్‌లకు వెళ్లాల్సి వచ్చేది. ఇకమీదట అలా జరగకుండా సర్కారు దవాఖానలలోనే పేదలకు ఉచితంగా అనేక రకాలైన వైద్య పరీక్షలు నిర్వహించడం ద్వారా పైసా ఖర్చు లేకుండానే వైద్య పరీక్షలు చేయించుకోవడం, వైద్యం పొందడం ద్వారా సామాన్యులకు మరింత మేలు కలుగాలన్నది సర్కారు ఉద్దేశం. కేవలం ప్రైవేటు రంగానికే పరిమితమైన డయాగ్నోస్టిక్ కేంద్రాలు సర్కారు దవాఖానలలో నెలకొల్పడానికి కసరత్తు జరుగుతుంది. కేవలం రోగ నిర్ధారణ కోసం వేలాది రూపాయలు ఖర్చు చేస్తున్న పరిస్థితుల నుంచి బయట పడేసి, నిరుపేదలకు సర్కారు దవాఖానలలోనే ఉచితంగా రోగ నిర్ధారణ పరీక్షలు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించింది. సబ్‌సెంటర్ స్థాయి మొదలుకుని బోధనా దవాఖానల స్థాయి వరకు అన్ని సర్కారు దవాఖానలలో డయాగ్నోస్టిక్ సెంటర్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్ర ప్రభుత్వం దేశంలోనే మొదటిసారి సర్కారు దవాఖానలలో రోగ నిర్ధారణ పరీక్ష కేంద్రాలు నెలకొల్పడానికి సంబంధించి బడ్జెట్‌ను సైతం కేటాయించినట్లు తెలిసింది. రోగ నిర్ధారణ కేంద్రాల నిర్వహణకు టీఎస్ఎమ్మెస్ఐడీసీలో ప్రత్యేక విభాగాన్ని నెలకొల్పి రాష్ట్ర వ్యాప్తంగా డయాగ్నోస్టిక్ సర్వీసులు పర్యవేక్షణ జరుగుతుంది.

58 రకాల రోగ నిర్ధారణ పరీక్షలు

సర్కారు దవాఖానలలో ఏర్పాటు చేసే డయాగ్నోస్టిక్ కేంద్రాలలో 58 రకాల వైద్య పరీక్షలు అందుబాటులోకి రానున్నాయి. నేషనల్ అర్బన్ హెల్త్ మిషన్ నిబంధనల ప్రకారం గ్రామీణ స్థాయిలోని సబ్ సెంటర్ నుంచి బోధనా దవాఖానల వరకు వైద్య పరీక్షల నిమిత్తం అవసరమైన యంత్రాలు, ల్యాబ్‌లను అందుబాటులోకి తీసుకురానున్నారు. ఇందులో అత్యంత అధునాతనమైన వైద్య పరీక్షల యంత్రాలు నెలకొల్పడానికి సర్కారు చర్యలు తీసుకుంటుంది. ఇందులో భాగంగా గంటకు 300 పరీక్షలు, 600 పరీక్షలు చేసే సామర్థ్యం గల సెమీ ఆటో ఎనలైజర్, పుల్లీ ఆటో ఎనలైజర్, 5 పార్ట్ సెల్‌కౌంటర్, కొలరీమీటర్, బైనాక్యులర్ మైక్రోస్కోప్, సెంట్రీఫ్యూజ్-16 ట్యూబ్, టూ చానల్ కొగులోమీటర్, యూరిన్ ఎనలైజర్, సీఎల్ఐఏ, హెచ్‌బీఏ1 ఎనలైజర్, ఎలక్ట్రోలైట్ ఎనలైజర్, ఎలక్ట్రోలైట్ బ్యాచ్ ఎనలైజర్, పుల్లీ ఆటో ఎలిసా ఎనలైజర్, టిష్యూ ప్రాసెసర్, యాంటిజెన్ రిట్రైవర్ ఫర్ ఐహెస్సీ యంత్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిసింది. సబ్‌సెంటర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఏరియా దవాఖానలలో సాధారణంగా చేయాల్సిన రోగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తారు. జిల్లా దవాఖానలు, బోధన దవాఖానలలో పూర్తిస్థాయిలో పరీక్షలు చేసే సౌకర్యాలు కల్పించి, అవసరమైన యంత్రాలను ఏర్పాటు చేయనున్నారు.

జిల్లా, బోధనా దవాఖానల్లో చేసే పరీక్షలు

జిల్లా దవాఖానలు, బోధనా దవాఖానలలో వివిధ రకాలు రోగ నిర్ధారణ పరీక్షలు అందుబాటులోకి రానున్నాయి. అందులో ప్రధానంగా ఆర్పీఆర్ ర్యాపిడ్ టెస్ట్, హెచ్ఐవీ ర్యాపిడ్ టెస్ట్, డెంగ్యూ ర్యాపిడ్ టెస్ట్, మలేరియా ర్యాపిడ్ టెస్ట్, రుమటాయిడ్ ఫ్యాక్టర్, టోటల్ రెడ్‌బ్లడ్ సెల్ కౌంట్, ప్లేట్‌లెట్ కౌంట్, పీసీవీ, బ్లడ్‌కల్చర్, యూరిన్‌కల్చర్, హిస్టోపాథాలజీ, బోన్‌మారో యాస్పిరేషన్, క్యాల్షియం, పొటాషియం, సోడియం, ట్రోపోనిన్ ఎల్డీహెచ్, హిమోగ్లోబిన్ ఎస్టిమేషన్(హెచ్‌బీ), టోటల్ ల్యూకోసైట్ కౌంట్(టీఎల్సీ), డిఫరెంట్ ల్యూకోసైట్ కౌంట్(డీఎల్సీ), ఎంపీ(స్లైడ్ మెథడ్), ఈఎస్సార్, పీబీఎఫ్, సీబీసీ, బ్లడ్ గ్రూప్(ఏబీవోఆర్‌హెచ్ టైపింగ్), టోటల్ ఇస్నోఫిల్ కౌంట్, కూంబ్స్ టెస్ట్ డైరెక్ట్, కూంబ్స్ టెస్ట్ ఇన్‌డైరెక్ట్, ప్రొథ్రాంబిన్ టైమ్ టెస్ట్ ఇన్ ఆర్, సెల్‌కౌంట్ అండ్ బయోకెమిస్ట్రీ, సెమెన్ ఎనాలసిస్ స్పెర్మ్‌కౌంట్, బ్లడ్‌షుగర్, బ్లడ్‌యూరియా, క్రియాటిన్, బైల్ రూబిన్(టీ), బైల్‌రూబిన్(డీ), జీవోటీ, జీపీటీ, టోటల్ ప్రొటీన్, ఆల్కలైన పాస్ఫేట్స్,యూరిన్ యాసిడ్, టోటల్ కొలస్ట్రాల్, ట్రైసరైడ్స్, వీఎల్డీఎల్, హెచ్‌డీఎల్, టీఎస్‌హెచ్, ఏఎస్‌వో, సీఆర్పీ, సైటోపాథాలజీ, కంప్లీట్ యూరిన్ పిక్చర్, యూరిన్ ప్రెగ్నెన్సీ టెస్ట్, యూరిన్ మైక్రోస్కోపీ, స్టూల్ ఫర్ ఓవీఏ టెస్ట్ తదితర రోగ నిర్ధారణ పరీక్షలు జిల్లా దవాఖానలు, బోధనా దవాఖానలలో అందుబాటులోకి రానున్నాయి.

వ్యాధుల నిర్ధారణకు పరీక్షలు

పేదలకు ఒనగూరనున్న ప్రయోజనం

ప్రభుత్వం సర్కారు దవాఖానలలో రోగ నిర్ధారణ పరీక్షల కేంద్రాల ఏర్పాటుకు నిర్ణయించడంతో పేదలకు ఎంతో మేలు కలుగుతుందని చెప్పవచ్చు. నేటి పరిస్థితులలో చిన్నారుల నుంచి మొదలుకుని ఏ చిన్న అనారోగ్య సమస్య ఎదురైనా దవాఖానలకు వెళ్లినా ముందుగా వివిధ రకాల రోగ నిర్ధారణ పరీక్షలు చేయించుకు రావాలని సూచిస్తున్నారు. ఇక కార్పొరేట్ దవాఖానలలో ఎలాంటి రోగ నిర్ధారణ పరీక్షలు జరపకుండా వైద్యం అందించరు. ఈ రకమైన వైద్యం గ్రామీణ ప్రాంతాలకు సైతం వ్యాపించింది. ఆర్‌ఎంపీలు, పీఎంపీలు, మిగతా వైద్యులు చిన్నపాటి అనారోగ్యానికి గురైనా రోగ నిర్ధారణ పరీక్షలకు రాస్తున్నారు. ప్రైవేటు డయాగ్నోస్టిక్ సెంటర్ల వారు తమ ఇష్టానుసారంగా రోగ నిర్ధారణ పరీక్షల ఫీజులు వసూలు చేస్తూ నిరుపేదలను నిట్ట నిలువునా దోపిడి చేస్తున్నారు. ప్రతి రోగ నిర్ధారణ పరీక్షకు సంబంధిత రెఫరల్ డాక్టర్‌కు కొంత శాతం డబ్బులు అందజేయాల్సి వస్తుండడంతో ఇటు డయాగ్నోస్టిక్ సెంటర్ల వారు తమ లాభాలు చూసుకుంటూ, డాక్టర్లకు ఇచ్చే పర్సంటేజీలు కలిపి రోగుల వద్ద వసూలు చేస్తున్నారు. ఈ పరిస్థితులలో ప్రభుత్వమే ఉచితంగా రోగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించేందుకు సర్కారు దవాఖానలలో డయాగ్నోస్టిక్ సెంటర్ల ఏర్పాటుతో నిరుపేదలకు సైతం ఎంతో మేలు కలుగనుంది. రోగ నిర్ధారణ పరీక్షల కోసం డబ్బులు వెచ్చించాల్సిన అవసరం లేకుండా ఉచితంగా ఈ సౌకర్యం పొందవచ్చు. సర్కారు దవాఖానలలో ఉచిత రోగ నిర్ధారణ పరీక్షలకు సర్కారు తీసుకున్న నిర్ణయం పట్ల సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

చారిత్రాత్మకమైన నిర్ణయం
ఖాజా మొయినోద్దీన్ (జడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు)



సర్కారు దవాఖానల్లో రోగ నిర్ధారణ పరీక్ష కేంద్రాలు నెలకొల్పాలని ప్రభుత్వం నిర్ణయించడం చారిత్రకమైంది. టీఆర్‌ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సర్కారు దవాఖానలను పటిష్టం చేయడం, ప్రతి పేదవాడికి అన్ని రకాల వైద్యం ఉచితంగా అందించడంపై దృష్టి పెట్టిన ప్రభుత్వం మరో ముందడుగు వేసి ఉచితంగా రోగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించేందుకు సబ్‌సెంటర్ స్థాయి నుంచి బోధనా దవాఖానల వరకు ఉచిత రోగ నిర్ధారణ కేంద్రాలు నెలకొల్పాలని నిర్ణయించడం చక్కటి కార్యక్రమం. పేదలకు సర్కారు దవాఖానలలో మరింత మెరుగైన వైద్యం కోసం కృషి చేస్తున్న సీఎం కేసీఆర్ ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయే కార్యక్రమాలు చేపడుతున్నారు.

పేదలకు మేలు కలుగుతుంది
జీ.అశోక్‌వర్ధన్‌రెడ్డి (టీఆర్‌ఎస్ నాయకులు)



సర్కారు దవాఖానలలో ఉచిత రోగ నిర్ధారణ పరీక్ష కేంద్రాల ఏర్పాటుతో పేదలకు మరింత మేలు కలుగుతుంది. ప్రతి నిరుపేదకు ఉచితంగా వైద్య సేవల కోసం ప్రవేశపెడుతున్న అనేక కార్యక్రమాలు, కల్పిస్తున్న సౌకర్యాలతో ఇప్పటికే సర్కారు దవాఖానలకు చికిత్స నిమిత్తం వచ్చే రోగుల సంఖ్య గణనీయంగా పెరిగింది. గతంలో సర్కారు దవాఖానకు వెళ్లడానికి అయిష్టత ప్రదర్శించే వారంతా నేడు సర్కారు దవాఖానలోనే చికిత్సలు చేయించుకునేందుకు ఆసక్తి ప్రదర్శిస్తున్నారు. సర్కారు దవాఖానలలో సౌకర్యాలు మెరుగవడం, మరింత మెరుగైన వైద్యం అందిస్తుండడం, 24 గంటలపాటు వైద్య సౌకర్యం కల్పిస్తుండడం వల్ల ప్రజలు సర్కారు దవాఖానలలోనే చికిత్సలు చేయించుకోవడానికి ఆసక్తి చూపిస్తున్నారు.

గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజీవరావు

వికారాబాద్ టౌన్ : గ్రంథాలయాలు దేవాలయాలతో సమానమని గ్రంథాలయాల్లో లభించే పుస్తకాలను యువత, నిరుద్యోగులు సద్వినియోగం చేసుకుని మేధస్సును పెంచుకోవాలని ఎమ్మెల్యే సంజీవరావు అన్నారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా గ్రంథాలయంలో డైరెక్టర్లతో చైర్మన్ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ గ్రంథాలయాల్లో ఎన్నో రకాల పుస్తకాలు లభిస్తాయని వాటిని నిరుద్యోగులు సద్వినియో గం చేసుకుని మంచి ఉద్యోగాలను పొందాలన్నారు. పోటీ పరీక్షల్లో నెగ్గాల ంటే తప్పనిసరిగా గ్ర ంథాలయాలకు రావాల్సిందేనన్నారు. వికారాబాద్ జిల్లా గ్రంథాలయానికి చైర్మన్‌గా కొండల్ రెడ్డి వచ్చిన త రువాత మరిన్ని పుస్తకాలను అందుబాటు లో ఉంచారన్నారు. గ్రంథాలయాల అభివృద్ధికి కొత్త చైర్మన్ ఎంతగానో కృషి చేస్తున్నారని ఆయన పే ర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొండల్‌రెడ్డి మాట్లాడుతూ తన వంతు బాధ్యతగా జిల్లా లో ఉన్నటువంటి గ్రంథాలయాల అభివృద్ధికి తప్పనిసరిగా పాటు పడుతామన్నారు. శిథిలావస్థకు చేరుకున్న గ్రంథాలయాలకు కొత్త భవనాలు నిర్మించేందుకు ప్ర యత్నం చేస్తున్నామన్నారు. ఇది వరకే దౌల్తాబాద్, దోమ మండలాల్లో కొత్త గ్రంథాలయ భవనాలను నిర్మించామన్నారు. గ్రామ పంచాయతీల నుండి గ్రంథాలయానికి రావాల్సిన రూ.50కోట్ల పన్ను పెండింగ్‌లో ఉందని, ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి, మంత్రుల దృష్టికి, ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పన్ను వచ్చేలా కృషి చేస్తామన్నారు. వికారాబాద్‌లో రూ. 1.20కోట్లతో నూతన కాంప్లెక్స్ భవనాన్ని నిర్మిస్తామన్నారు. స్టడీ సర్కిల్‌ను కూడా త్వరలో ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. జిల్లాలో 107 మంది ఉద్యోగుల రిక్రూట్‌మెంట్‌కు ప్రభుత్వానికి నివేదిక పం పామని త్వరలో పని పూర్తి అవుతుందన్నారు. జిల్లా పరిషత్ పాఠశాలల్లో, కళాశాలల్లో బీడీసీ సెంటర్లు ఏర్పా టు చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. ప్రస్తుతం గ్రంథాలయంలో నేటి నుండి స్పోకెన్ ఇంగ్లీష్ కోచింగ్‌ను ఉచితంగా ప్రారంభించామన్నారు. త్వరలో గ్రూప్-2 కోచింగ్ సెంటర్‌ను కూడా ప్రారంభిస్తామన్నారు. ఇక్కడకు వచ్చే యువతీ యువకులకు వైఫై సేవలు అందిస్తున్నామన్నారు. అన్ని గ్రంథాలయాల్లో ఉన్న మరమ్మతు పనులను త్వరలో పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ డైరెక్టర్లు దయాకర్‌రెడ్డి, మొగులప్ప, యాదయ్య, శోభారాణి, భారతమ్మ, కార్యదర్శి పీజీవీ రాణి తదితరులు ఉన్నారు.

వికారాబాద్



వికారాబాద్ టౌన్ : వికారాబాద్‌కు నూతనంగా వచ్చిన జిల్లా కలెక్టర్ ఒమర్ జలీల్‌ను ఎమ్మెల్యే బి. సంజీవరావు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

రైతు సంక్షేమం కోసమే కొనుగోలు కేంద్రాలు

- దళారుల మోసాలకు అడ్డుకట్ట
- మద్దతు ధర లభిస్తుంది
- కేంద్రాల ఏర్పాటుతో రైతులకు న్యాయం
- ఎమ్మెల్యే బీ. సంజీవరావు



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సంజీవరావు

ధారూరు : దళారులను అరికట్టి, రైతులకు మద్దతు ధరను కల్పించుటకే ప్రభుత్వం కంది కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నదని వికారాబాద్ ఎమ్మెల్యే బీ.సంజీవ రావు అన్నారు. ధారూరు సహకార సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఎమ్మెల్యే కంది కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిలాల్లో 17కంది కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని, వీటిలో 16డీసీఎంస్ ఆధ్వర్యంలో ప్రారంభించగా, ధారూరు సహకార సంఘం పాలక వర్గం కృషితో సహకార సంఘానికి కొనుగోలు కేంద్రం మంజూరైందని తెలిపారు. పాలకవర్గం చేసిన తీర్మానం మేరకు మంత్రి మహేందర్‌రెడ్డి మార్క్‌ఫెడ్ ఉన్నతాధికారులతో మాట్లాడి కంది కొనుగోలు కేంద్రాన్ని మంజూరు చేయించారన్నారు. టీఆర్‌ఎస్ ప్రభుత్వం రైతుల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నదని అన్నారు. వ్యవసాయానికి 24గంటల నిరంతర విద్యుత్‌ను ఇచ్చిన ఘనత కేసీఆర్‌దేనని అన్నారు. 24గంటల విద్యుత్ సరఫరాతో రైతులు అన్ని సీజన్లలో సాగు పంటలను వేసుకునేలా ప్రభుత్వం చర్యలు తీసుకున్నదని అన్నారు. వచ్చే ఖరీఫ్ సీజన్ నుంచి పంటల పెట్టుబడి కోసం ఎకరాకు రూ.4వేల చొప్పున రైతుల ఖాతాలో జమ చేయుటకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నదని అన్నారు. కార్యక్రమంలో భాగంగా సహకార సంఘం ఛైర్మన్ హన్మంత్‌రెడ్డి మాట్లాడుతూ రైతులకు రుణమాఫీ డబ్బులను పూర్తి స్థాయిలో అందజేశామన్నారు. ధారూరుకు సహకార బ్యాంకు మంజూరైందని, సహకార బ్యాంకు ఏర్పాటుకు భవనాన్ని చూస్తున్నామని, త్వరలో బ్యాంకు సేవలు ప్రారంభమవుతాయని అన్నారు. సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ద్వారా 3439మంది రైతుల వద్ద 35,456 బస్తాలు, 17,298క్వింటాళ్ల మొక్కజొన్నలను కొనుగోలు చేశామని తెలిపారు. మొక్కజొన్నల కొనుగోలుకు నాణ్యమైన బస్తాలను సరఫరా చేయలేదని, దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొవడంతో పాటు నష్ట పోయారని రైతులు పాలకుల దృష్టికి తీసుకెళ్లారు. నాణ్యమైన బస్తాలు సరఫరా కాలేదన్న విషయం మా దృష్టికి వచ్చిందని, సమస్యను మార్క్‌ఫెడ్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి నాణ్యమైన బస్తాలు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కంది కొనుగోలు కేంద్రానికి కందులను విక్రయించడానికి తెచ్చే రైతులు ప్రభుత్వ నిబంధనల మేరకు తీసుకరావాలని కోరారు. క్వింటాలు కందులకు ప్రభుత్వం రూ.5450ల మద్దతు ధరను నిర్ణయించిందని, ఎకరాకు 5క్వింటాళ్ల కందులను మాత్రమే కొనుగోలు చేస్తామని, ఒక్కో రోజు ఒక్కో రైతు వద్ద 25క్వింటాళ్ల వరకు మాత్రమే కొనుగోలు చేస్తామని తెలిపారు. కొనుగోలు కేంద్రానికి ఎర్ర కందులను మాత్రమే తీసుకుని రావాలని, తేమ 12శాతం కంటే ఎక్కువ ఉండకుండా తీసుకుని రావాలని కోరారు. కందులను విక్రయించడానికి వచ్చే రైతులు మండల వ్యవసాయాధికారి, లేదా స్థానిక వీఆర్వో ధ్రువీకరణ పత్రంతో పాటు పట్టా పాసుపుస్తకం, బ్యాంకు ఖాతా పాసుపుస్తకం, ఆధార్‌కార్డు జిరాక్సులను తీసుకుని రావాలని కోరారు. కౌలు రైతులు పట్టాదారు పాసు పుస్తకం జిరాక్సుతో పాటు కౌలుదారు పైన పేర్కొన్న వాటిని సమర్పించాలన్నారు. కార్యక్రమంలో సహకార సంఘం వైస్ ఛైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, జిల్లా కోఆపరేటివ్ మేనేజర్ హరిణి, మండల రైతు సమన్వయ కమిటీ కన్వీనర్ రాంరెడ్డి, జిల్లా రైతు సమన్వయ కమిటీ సభ్యులు రాజేందర్‌రెడ్డి, సీఈఓ నర్సిములు, సహకార సంఘం డైరెక్టర్లు, సిబ్బంది, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, టీఆర్‌ఎస్ ప్రధాన కార్యదర్శి కావలి అంజయ్య, ఉపాధ్యక్షుడు డీ.రాములు, టీఆర్‌ఎస్ నాయకులు రవీందర్‌రెడ్డి, భీంసేన్‌చారి, చిన్నయ్యగౌడ్, రామచంద్రయ్య, ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభానికి నోచుకోని బస్టాండ్



మరమ్మతులు చేయడంతో కళకళలాడుతున్న బస్‌స్టాండ్

మోమిన్‌పేట : ప్రయాణికుల సౌకర్యార్థం శిథిలావస్థలో ఉన్న మరుగు దొడ్లను పునఃమరమ్మతులు చేపట్టి నెలలు గడుస్తున్నా వాటిని ప్రారంభించడంలో అధికారులు చొరవ చూపక పొడంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కోక తప్పడం లేదు. గత రెండు నెలల కిందట వీటి మరమ్మతులు చేపట్టినప్పటికీ అధికారులు ఎందుకు ప్రారంభించడంలేదో ప్రయాణికులకు ప్రశ్నార్థకంగా మిగిలింది. మరుగుదొడ్ల మరమ్మతులతో పాటు బస్ స్టాండ్‌కు మరమ్మతులు చేపట్టి ప్రయాణికులకు సౌకర్యంగా ఆదనంగా రెండు ప్లాట్ ఫారంలు కూడ నిర్మించారు. తాగు నీటి సౌకర్యం కల్పించడం కోసం బస్‌స్టాండ్ ఆవరణలో సంపు లాంటి సౌకర్యాలు ఏర్పాటు చేశారు. లక్షల రూపాయలను వెచ్చించి మరమ్మతులు చేసినా ప్రయాణికులకు ఎందుకు అందుబాటులోకి తేవడం లేదని ప్రయాణికులు వాపోతున్నారు.

ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా నూతన కమిటీ ఎన్నిక



జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన యాదగిరి

వికారాబాద్ టౌన్ : శుక్రవారం వికారాబాద్ పట్టణంలోని ఎస్‌ఎఫ్‌ఐ కార్యాలయంలో ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర అధ్యక్షుడు నాగేశ్వర్ ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. జిల్లా నూతన కమిటీ అధ్యక్షునిగా యాదగిరి, కార్యదర్శిగా రామకృష్ణ, ఉపాధ్యక్షులుగా సతీశ్, నాగవర్ధన్, సహాయ కార్యదర్శిగా పరమేశ్వరి, అనిల్,ప్రవీణ్, శ్రీనివాస్‌లను ఏక గ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షుడు యాదగిరి మాట్లాడుతూ నాపై ఇంత నమ్మకం ఉంచి జిల్లా బాధ్యతలు అప్పగించినందుకు చాలా సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు. నమ్మకాన్ని వమ్ము చేయకుండా విద్యార్థుల సమస్యలపై పోరాడుతామన్నారు. మూడో సారి జిల్లా అధ్యక్షునిగా ఎన్నిక కావడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర నాయకులకు, జిల్లా నాయకులకు రుణపడి ఉంటామన్నారు. ఈ ఎన్నిక కార్యక్రమంలో పలువురు ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు ఉన్నారు.



ధారూరు : తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం 2018 క్యాలెండర్‌ను మండల విద్యాధికారి ఎన్.బాబుసింగ్, పలువురు అధికారులు, టీపీయూఎస్ సంఘం సంభ్యులు శుక్రవారం ఆవిష్కరించారు.

అటవీ అధికారులు ఆగడాలను అరికట్టండి

ఎమ్మెల్యే సంజీవరావుతో రైతుల మొర



ఎమ్మెల్యే సంజీవరావును కలిసి తమ గోడును చెప్పుకుంటున్న అంపల్లి రైతులు

ధారూరు : ఎన్నో ఏండ్లుగా కబ్జాలో ఉండి సాగు చేసుకుంటున్న భూముల్లో అటవీ అధికారులు కందకాలను తవ్వుతున్నారని, అటవీ అధికారుల ఆగడాలను అడ్డుకోవాలంటూ అంపల్లి తండాకు చెందిన రైతులు శుక్రవారం ధారూరు సహకార సంఘం వద్ద ఎమ్మెల్యే బీ.సంజీవరావును కలిసి తమ గోడును వివరించారు. ఆ భూముల్లో కందకాలను తవ్వితే మా బతుకులు చిద్రమవుతాయని, కబ్జాలో ఉన్న రైతులందరికి శాశ్వత పట్టాలను ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని రైతులు ఎమ్మెల్యేను కోరారు. రాష్ట్ర కార్మిక విభాగం నాయకుడు భూమోళ్ల కృష్ణయ్య, జిల్లా సీఐటీయూ నాయకుడు ఆర్.మహిపాల్‌లు రైతుల సమస్యను ఎమ్మెల్యేకు వివరించి ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి వారి సమస్యను పరిష్కరించుటకు కృషి చేయాలని, శాశ్వత భూ పట్టాలు రైతులకు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అంపల్లి, గురుదొట్ల సమీపంలో అటవీ భూములు ఉన్నాయని, పలువురు రైతులు అటవీ భూములను కబ్జా చేశారని, రైతులు కబ్జా చేసిన అటవీ భూమిలోనే కందకాలను తవ్విస్తున్నామని అటవీ అధికారులు తెలిపారు. సర్వే నెంబరు 10లో 198ఎకరాల అటవీ భూమి ఉందని, ఇందులో 50ఎకరాలు కబ్జాకు గురైందని, సర్వే నెంబరు 20లో 232ఎకరాల అటవీ భూమి ఉండగా 50ఎకరాల అటవీ భూమిని కబ్జా చేశారని, సర్వే నెంబరు 43లో 155ఎకరాల అటవీ భూమి ఉండగా 55ఎకరాలు కబ్జాకు గురైందని అటవీ అధికారులు తెలిపారు. అటవీ భూమిని దాదాపు 50మంది రైతులు కబ్జా చేసినట్లు గుర్తించామని, కబ్జాకు గురైన అటవీ భూమిని గుర్తించి కందకాలను తవ్విస్తున్నామని ధారూరు రేంజ్ అధికారి వెంకటయ్యగౌడ్ తెలిపారు. రైతులకు పట్టాలు ఇచ్చే వరకు పోరాటం చేస్తామని కార్మిక విభాగం, సీఐటీయూ నాయకులు,రైతులు,ప్రజాప్రతినిధులు తదితరులు తెలిపారు.

నేడు తొరుమామిడిలో మహా పడిపూజ

బంట్వారం : శనివారం మండల పరిధిలోని తొరుమామిడిలో అయ్యప్ప స్వాముల మహా పడిపూజ నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ మొగులయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం స్థానిక బాలాజీ మందిరంలో ఈ మహా పడిపూజ నిర్వహిస్తామని, మండల పరిసర గ్రామాల అయప్ప స్వాములు హాజరవ్వాలని ఆయన కోరారు. ఉదయం 10 గంటల నుండి ప్రత్యేక పూజా కార్యక్రమాలు, నిర్వహించి, మధ్యాహ్నం భిక్షను నిర్వహిస్తామని చెప్పారు. స్థానిక భక్తులు సైతం అధిక సంఖ్యలో హాజరవ్వాలన్నారు.

స్వచ్ఛ సర్వేక్షణపై అధికారుల తనిఖీ



మున్సిపల్ కార్యాలయంలో రికార్డులను పరిశీలిస్తున్న కేంద్ర బృందం

వికారాబాద్ టౌన్ : శుక్రవారం వికారాబాద్ పురపాలక సంఘంలో స్వచ్ఛ సర్వేక్షన్ ప్రత్యేక కేంద్ర బృందం రికార్డుల పరిశీలన కార్యక్రమం రెండో రోజుకు చేరుకుంది. ప్రత్యేక బృందం సభ్యులు నేరుగా పలు వార్డుల్లో పర్యటించి మున్సిపల్ అధికారులు ప్రజలకు అందించే సేవలను కేంద్ర పరిశీలకులు ఏ.రవి, మాణిక్యంలు ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆయా వార్డులలో తిరిగి మున్సిపల్ అధికారుల పనితీరును తెలుసుకున్నారు. స్వచ్ఛ సర్వేక్షన పని తీరు ఎంత మందికి తెలుసనే విషయాన్ని ప్రజలను అడిగి వారు తెలుసుకున్నారు. మున్సిపల్ సిబ్బంది ఇంటింటికి వచ్చి చెత్తను సేకరిస్తున్నారా లేదా అని తెలుసుకున్నారు. అదే విధంగా పారిశుద్ధంపై మున్సిపల్ అధికారులు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో స్వచ్ఛ సర్వేక్షన రికార్డులను పూర్తిగా పరిశీలించడం జరిగింది. ఎలాంటి అనుమానాలు వచ్చినా మున్సిపల్ ఛైర్మన్, కమిషనర్, సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ రికార్డుల పరిశీలిన కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణరెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజినీర్ సత్యనారాయణ, మేనేజర్ నరేశ్‌కుమార్, అసిస్టెంట్ ఇంజినీర్‌లు శ్రీకాంత్, గుణాకర్, మెప్మా డీఎంసీ రవికుమార్, ఏడీఎంసీ వెంకటేశ్, శానిటరి ఇన్‌స్పెక్టర్ ఏసుదాసు తదితరులు ఉన్నారు.

పాఠశాలల్లో మానిటరింగ్ అధికారుల పరిశీలన




పాఠశాలలో తనిఖీలు నిర్వహిస్తున్న మానిటరింగ్ అధికారులు

నవాబుపేట : మండల పరిధిలోని ఎక్‌మామిడి, గంగ్యాడ, ఎల్లకొండ,మోడల్ స్కూల్‌లను జిల్లా కలెక్టర్, విద్యాధికారి ఆదేశాల మేరకు మానిటరింగ్ అధికారుల బృందం సందర్శించారు. ఈ సందర్భంగా ఎఫ్ఏ 1 ఫలితాలు, ఎఫ్ ఏ మూల్యాంకనం , ప్రాజెక్టు పనులు, ల్యాబ్ పనులు, స్లిప్ టెస్టుల నిర్వాహణలతో పాటు పాఠశాలలో మౌలిక సదుపాయాలపై అధికారుల బృందం తనిఖీలు నిర్వహించారు. 10వ తరగతి ప్రత్యేక తరగతుల నిర్వాహణ పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యాధికారి గోపాల్, సెక్టోరల్ అధికారి జీ.రవి, జీహెచ్‌ఎం అశోక్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శివకుమార్, సత్యనారాయణ, కిష్టయ్య, ఉపాధ్యాయులు రామకృష్ణారెడ్డి, బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

NEET MODEL PAPER

For Feedback...
vijetha.nt@gmail.com

విజేత



Nakrekanti Seenaiah
Senior Lecturer
Expert in Neet
Hyderabad

Continue From Jan 5th

53) (A): Ovulation takes place When the blood level of luteinizing hormone is high
(R): Luteinizing hormone is responsible for ovulation
1) If both A & R are true and R is the correct explanation of the A
2) If both A & R are true but R is not the correct explanation of the A
3) If A is true, but R is false
4) If both A & R are false

54) Correct sequence of hormone secretion from the beginning of menstruation is
1) FSH, progesterone, estrogen
2) Estrogen, FSH, Progesterone
3) FSH, estrogen, progesterone
4) Estrogen, progesterone, FSH

55) Which of the following chemicals can be used under chemical methods for contraception ?
1) Lactic acid 2) Boric acid
3) Citric acid 4) All of these

56) Find the correct match

Column I	Column II
a) Phenotype	i) G. Shull
b) Heterosis	ii) Johansson
c) Heterozygous	iii) Correns
d) Incomplete dominance	iv) Bateson

1) a-ii,b-I,c-iv,d-iii 2) a-ii,b-I,c-iii,d-iv
3) a-iv,b-I,c-iii,d-ii 4) a-I,b-ii,c-iii,d-iv

57) When red and white flowered Mirabilis plants are crossed all pink flower are produced in F1 generation . When F_1 progeny is selfed, the expected phenotypic and genotypic ratios are, respectively
1) 1:2:1 & 3:1 2) 3:1 & 1:2:1
3) 1:2:1 & 1:2:1 4) 1:1 & 1:1:1

58) In a cross in Drosophila, the heterozygous member with gray body (b+) and long wings (vg+) was crossed with the one with black body and vestigial wings. The progeny had the following ratio: grey vestigial-24; grey long- 126; black long -26; black vestigial-124;. What is the frequency of recombinants in the population ?
1) 15.8% 2) 16.7 %
3) 17.5 % 4) 14.5 %

59) According to Mendelism, which character is showing dominance ?
1) Terminal position of flower
2) Green color in seed coat
3) Wrinkled seeds
4) Green pod color

60) Hemophilia is more commonly seen in human males than in human females because
1) This disease is due to a Y-linked recessive mutation
2) This disease is due to a x-linked recessive mutation
3) This disease is due to a x-linked dominant mutation
4) A greater proportion of girls die in infancy

61) ABO blood group in humans are controlled by gene I. It has three alleles- IA, IB and I. Since there are three different alleles ,six different genotypes are possible . How many phenotypes can occur ?
1) Three 2) One 3) Four 4) Two

62) In Which one of the following combinations , 1-4, of the number of chromosomes is the present day hexaploid wheat correctly represented ?

Combination	1	2	3	4
Monosomic	21	7	21	41
Haploid	28	28	7	21
Nullisomic	42	40	42	40
Trisomic	43	42	43	43

63) Which one of the following triplet codes is correctly matched with its specificity for an amino acid in protein synthesis or as a start or stop codon ?
1) UCG-Start 2) UUU-Stop
3) UGU-Leusine 4) UAC-Tyrosine

64) The production of a human protein in bacteria by genetic engineering is possible because
1) Bacterial cell can carry out the RNA splicing reactions
2) The mechanism of gene regulation is identical in humans and bacteria
3) The human chromosome can replicate in bacterial cell
4) The genetic code is universal

65) During transcription , holoenzyme RNA polymerase binds to a DNA sequence and the DNA assumes a saddle-like structure at that point. What is that sequence called ?
1) CAAT box 2) GGTT box
3) AAAT box 4) TATA box

66) Which one of the following statement is true for protein synthesis (translation) ?
1) Amino acids are directly recognized by mRNA
2) The third base of the codon is less specific
3) Only one codon codes for an amino acid
4) Every tRNA molecule has more than one amino acid attachment site

67) Which one correctly describes homologous structures ?
1) Organs with anatomical similarities but performing different functions
2) Organs with anatomical similarities but performing same functions
3) Organs that have no function now but had an important function in ancestors
4) Organs appearing only in embryonic stage and disappearing later in the adult

68) Potato and sweet potato have edible parts that are
1) Homologous 2) Analogous
3) Recent introductions
4) Two species of the same genus

69) Which of the following is the correct sequence of events in the origin of new species according to Darwinism ?
1) Natural selection, variation & their inheritance , survival of fittest, struggle for existence , high rate of reproduction
2) High rate of reproduction ,constancy in number, struggle for existence, inheritable variations, survival of fittest natural selection
3) High rate of reproduction, variations, constancy in number, struggle for existence, survival of fittest
4) Variation, high rate of reproduction , constancy in number, struggle for existence, survival of fittest, natural selection

70) A prescription letter reads the following treatment advise – Metronidazole, Tinidazole, Emetine. Which amongst the following diseases is it dealing with ?
1) Dengue 2) Malaria
3) Amoebiasis 4) Pneumonia

71) Which of the following immunity is conferred by the transfer of immune products such as antibodies from an individual into a non-immune individual ?
1) Adaptive immunity
2) Specific immunity
3) Active immunity
4) Passive immunity

72) The use of cannabis products(bhang, charas,ganja,marijuana, and hashish)
1) Causes depression of brain activity and feeling of calmness
2) Alters thought , perception, and feelings
3) Suppresses brain function and relieves pain
4) Stimulates the nervous system and increases alertness and activity

73) Cybrid is a result of
1) Fusion of cytoplasm and nuclei of the two somatic cells
2) Fusion of cytoplasm of two somatic cells but the nuclei remain unfused
3) Fusion of cytoplasm of two somatic cells, but the nucleus of one cell persists and the nucleus of the second cell degenerates
4) Fusion of cytoplasm of two somatic cells, but one part of the nucleus of one cell fuses with the entire nucleus of the second cell

74) Which one of the following is an example of carrying out biological control of pests/diseases using microbes ?
1) Nucleo polyhedral virus against white rust in Brassica
2) Bt-cotton to increase cotton yield
3) Lady bird beetle against aphids in mustard
4) Trichoderma sp. against certain plant pathogens

75) The conventional method for naming restriction enzymes is followed. In case of Eco RI, the "R" indicates
1) Genus 2) Species
3) Name of the scientist 4) Strain

76) Restriction endonucleases are most widely used in recombinant DNA technology . They are obtained from
1) Bacteriophage 2) Bacterial cells
3) Plasmids 4) All prokaryotic cells

77) DNA fingerprinting refers to
1) Techniques used for the identification of fingerprints of individuals
2) Molecular analysis of profiles of DNA samples
3) Analysis of DNA samples using imprinting devices
4) Techniques used for molecular analysis of different specimens of DNA

78) Which of the following cry gene codes for the protein which can control the corn borer effectively ?
1) cry I Ac 2) cry II Ab
3) cry I A b 4) cry II Ac

79) Which of the following techniques is based upon the principle of antigen-antibody interaction ?
1) PCR 2) ELISA
3) Recombinant DNA technology
4) RNA interference

80) The capacity to blend with surroundings is called
1) Hibernation 2) Mimicry
3) Camouflage 4) Aestivation

81) The increased number & density of species in the region of ecotone is called
1) Edge effect
2) Sympatric speciation
3) Dominance 4) Abundance

82) The interaction between two living organisms of different species which is beneficial to both but is not obligatory because they can live without each other is known as
1) Proto-cooperation
2) Mutualism or symbiosis
3) Commensalism 4) Amensalism

83) Sacred groves are especially useful in
1) Generating environmental awareness
2) Preventing soil erosion
3) Year-round flow of water in rivers
4) Conserving rare and threatened species

84) The amount of living material & nutrients present in different trophic levels & soil at any given time are called, respectively
1) Standing state & standing crop
2) Standing crop & standing state
3) Standing state & standing quality
4) Biomass & standing crop

85) Which one of the following is not a functional unit of an ecosystem ?
1) Decomposition 2) Productivity
3) Stratification 4) Energy flow

86) Threats to biodiversity come from
1) Habitat loss
2) Over exploitation
3) Intensive agriculture
4) All of the above

87) Establishment of national parks and sanctuaries is a strategy for
1) Conservation of wildlife
2) Studying wildlife biology
3) Creating awareness about wildlife
4) Preventing wild animals entering villages

88) Greenhouse gases are
1) Absorbers of long-wave radiations from the earth
2) Transparent to both solar radiations and long-wave radiation from the earth
3) Absorbers of solar radiations for warming the atmosphere
4) Transparent to emissions from the earth for passage into outer space

Key

53) 1	54) 3	55) 4	56) 1	57) 3	58) 2
59) 4	60) 2	61) 3	62) 4	63) 4	64) 4
65) 4	66) 2	67) 1	68) 2	69) 2	70) 3
71) 4	72) 2	73) 3	74) 4	75) 4	76) 2
77) 2	78) 3	79) 2	80) 3	81) 1	82) 1
83) 4	84) 2	85) 3	86) 4	87) 1	88) 1

What is dimensional analysis?

For Feedback...
vijetha.nt@gmail.com



విజేత

P. Sreenivas
Physics Sr.Faculty,
Hyderabad
9700724464



Long Answer Questions

Continue from Dec 24th **Senior inter**

10) State basic postulates of Bohr's model of Hydrogen atom & hence derive an expression for the radius or orbit and the energy of orbital electron in a hydrogen action.

A) **BOHR'S POSTULATES: -**

→ Electron can revolve around the nucleus in certain orbits called stationery orbits. And the coulombs force of attraction between electron and positively charged nucleus provides necessary centripetal force $\frac{K(Ze)(e)}{r^2} = \frac{my^2}{r}$

→ The angular momentum of the electron is equal to integral multiple of $\frac{h}{2\pi}$ i.e., mvr = $\frac{nh}{2\pi}$, where n – 1, 2, 3, ... principle quantum numbers.

→ Electrons in the stationary orbits have a definite amount of energy which equals to the total energy of the electron in that orbit. So, they revolve without radiating energy

→ Energy is radiated or absorbed when an electron jumps from one stationery orbit to another stationery orbit. This energy is equal to the energy difference between these two orbits and emitted or absorbed as one quantum of radiation of frequency (v) given by planck's equation

$E_2 - E_1 = hv \Rightarrow E_2 - E_1 = hv = \frac{hc}{\lambda}$

This frequency is called Bohr's frequency condition or Bohr's frequency

RADIUS OF BOHR'S ORBIT: When mass of the nucleus is large compared to revolving electron then electron revolues around the nucleus in circular orbit. According to first postulate $\frac{K(Ze)(e)}{r^2} = \frac{mY^2}{r}$ -------

According to 2nd postulate $mvr = \frac{nh}{2\pi}$ (OR) $V = \frac{NH}{2\pi MR}$ ----

After solving equations r= $\frac{n^2h^2}{4\pi^2KZe^2m}$

For nth orbit $r_n = \left[\frac{n^2}{4\pi^2Kme^2}\right]\frac{n^2}{Z}$ -----------

→ For hydrogen atom z = 1, radius of the 1st orbit
$r_1 = 0.529 \times 10^{-10}$ m ≙ $0.53\ A^o$

This value is called Bohr's radius & orbit is called Bohr's orbit

→ In general radius of nth orbit of a hydrogen like atom is given by $r_n = 0.53 \times \frac{n^2}{Z}\ A^o$

ENERGY OF ELECTRON IN THE ORBIT: The kinetic energy of electron revolving round the nucleus in nth orbit is given by

$K_n = \frac{1}{2}mv^2 = \frac{2\pi^2K^2e^4m}{n^2}\cdot\frac{Z^2}{n^2}$ ---------- $\therefore K_n \alpha \frac{Z^2}{n^2}$

→ If the reference level is at infinite then electrostatic P.E. is given by $U_n = \frac{-K(Ze)(e)}{r_n} = -Ke^2\left[\frac{4\pi^2KMZe^2}{n^2h^2}\right]$

$\therefore U_n = \frac{-4\pi^2K^2e^2M}{h^2}\left(\frac{Z^2}{n^2}\right)$ ------

Total energy of the $E_n = K_n + U_n = \frac{-2\pi^2K^2mz^2e^4}{n^2n^2}$ in the nth orbit En = $\frac{-2\pi^2K^2e^4m}{n^2}\left(\frac{z^2}{n^2}\right)$ ....

Above equation can be simplified as $En = -13.6\,\frac{z^2}{n^2}\,ev$


→ When -13.6 ev in the T.E. of the e- in the ground state of an Hydrogen atom

∴ P.E . : K.E.: T.E = - 2:1:-1.

11) Explain the principle and working of a nuclear reactor with the help of a diagram

A) **NUCLEAR REACTOR: -** A nuclear reactor is a device in which nuclear fission can be carried out through sustained & a controlled chain reaction. By making use of Uranium as a fuel, the products such as neutrons, Radio isotopes & heat energy are produced.

Construction: A nuclear reactor consists of thick blocks of carbon surrounded by thick absorbing walls of concrete as in fig



→ The other parts of the nuclear reactor are as follows

1) **Nuclear Fuel: -**
The fissionable material used in the reactor is called nuclear fuel. The nuclear fuels used are natural Uranium, enriched uranium platinum U – 233

2) **Moderator:** Moderators are used to slow down the fast moving neutrons those participate in fission process. Heavy water, graphite are used as moderators.

3) **Control Rods: -** Control rods absorb the neutrons and control the chain reaction. Cadmium & boron are used as control rods.

4) **Coolant:** -The heat generated in fuel elements is removed by using suitable coolant to flow around them. The coolants used are water, molten sodium etc.

5) **Protective Shield: -** Nuclear radiations are harmful for human body. To protect from these radiations thick walls of cement, concrete & lead is provided around the reactor. This is called shielding.

Working of Reactor: - Uranium fuel rods are placed in the aluminum cylinders which are separated by some distance. The graphite moderator is placed in between the fuel cylinder. When a few ^{235}U nuclei undergo fission, fast neutrons are liberated. These neutrons pass through graphite moderator, it slows down the fast moving neutrons. These are captured by U^{235} to carry out chain reaction the heat generated is used for heating water & produce steam. This steam is made to rotate turbines and generate electricity

Uses:
i) To generate electric power
ii) To produce nuclear fuel plutonium – 239 & other Radioactive materials

INTER SPECIAL PHYSICS

12) What is radioactivity? State the law of radioactive decay, show that radioactive decay is exponential in nature.

A) **Radio – Activity: -** It is a nuclear phenomenon in which an unstable nucleus disintegrate spontaneously by emitting α, β, γ rays is called Radio – activity.

Law of Radioactivity Decay: -
The no of nuclei decaying per unit time at any instant is directly proportional to the number of nuclei (N) present at that instant & is independent of the external physical conditions like temperature, pressure, chemical composition etc.

Explanation: -

→ Let N be the number of radioactive atoms present at a time t & N_o is the initial no of radioactive nuclei

→ Let d_N atoms disintegrates in time dt according to the law of radioactive decay $\frac{dN}{dt}\,\alpha\,N \Rightarrow \frac{dN}{dt} = -\lambda N$ ------

Where λ - proportionality constant & is called decay constant (or) disintegration constant

→ -ve sign indicates that as time increased N decreases

$\frac{dN}{N} = -\lambda dt$ I.O.B.S

$Log_e N = -\lambda t + C$, C – constant of integration


At time t = 0, N = N_o

We get $log_e N_o = e$

$log_e N = -\lambda t + log_e N_o$

$log_e N - log_e N_o = -\lambda t$

$log_e\left(\frac{N}{N_o}\right) = -\lambda t$ ∴ $N = N_o\,e^{-\lambda t}$



→ Above equation is known as the decay law. It is an exponential law

Very Short Answers

1. PHYSICAL WORLD **Junior inter**

1) What is Physics?
A) i) Physics deals with the study of the basis laws of nature and their manifestation in different phenomena
ii) The basic laws of physics are universal and apply in widely different context and conditions

2) What is discovery of C.V. Raman?
A) Sir C.V. Raman discovered Raman effect scattering of light by molecules is known as Raman effect

3) Which of the following has symmetry
a) Acceleration due to gravity (b) law of gravitation
A) a) Acceleration due to gravity is symmetry
b) Law of gravitation is symmetry

4) What is contribution of S. Chadra Sekhar to Physics?
A) Chadra Sekhar limit structure and evolution of stars i.e. Chadra sekhar limt = 1.4 times of mass of sun

5) What are the fundamental forces in nature?
A) They are four fundamental forces in nature
1) The Gravitational force
2) The Electromagnetic force
3) The strong nuclear force and
4) The weak nuclear force

2. UNITS AND MEASUREMENTS

1) Distinguish between Accuracy and Precision?
A)

Accuracy	Precision
1) The degree of closeness of a measured value to its true value is accuracy	1) The degree of closeness among several measured value is precision
2) It depends on the errors	2) Precision depends on the least count of the measuring instrument

2) What are the different types of errors that can occur in a measurement?
A) Mainly they are three types of errors
1) Systematic errors
2) Random errors 3) Gross erros

3) Distinguish between fundamental units and derived units?
A) Fundamental units: - The units of the fundamental physical quantities are called "Fundamental units".
Ex: - Meter, Kilogram, Second etc

4) Express unified atomic mass unit in Kg?
A) 1 unified atomic mass unit = 1 amu = $\frac{1}{12}$ of the mass of carbon 12 atom. 1 amu = 1.66×10^{-27} Kg.

5) What is dimensional analysis?
A) The analysis in which a physical quantity is represented as mathematical powers of fundamental physical quantities is called the dimensional analysis
Ex: - [Force] = mLT^{-2}

6) The velocity of a body is given by V = At^2 + Bt + C if V and t are expressed in SI, what are the units of A, B and C ?
A) Here V = At^2 + Bt + C according to principle of Homogeneity
[V] = [At^2] = [Bt] = [C]
[V] = [At^2] ⇒ LT^{-1}
LT^{-1} = [A].T^2 ⇒ [A] = LT^{-3}
So, unit of A is ms^{-3} similarly
And [V] = [C] ⇒ [C] = LT^{-1} so unit of C is ms^{-1}

7) State the number of significant figures in the following
a) 6729 b) 0.024 c) 0.08240 d) 6.032 e) 4.57 x 10^8
A) a) 6729 contains four significant figures
b) 0.024 contains only two significant figures
c) 0.08240 contains four significant figures
d) 6.032 contains four significant figures
e) 4.57 x 10^8 contains three significant figures

8) How can systematic errors be minimized or eliminated?
A) By improving experimental techniques, selecting better instruments

9) The error in measurement of radius of a sphere is 1% What is the error in the measurement of volume?
A) Given
Volume of sphere
(v) = $\frac{4}{3}\pi r^3$ i.e $v \propto r^3$

$\Rightarrow \frac{\Delta v}{v} = 3\left(\frac{\Delta r}{r}\right)$

$\therefore \frac{\Delta v}{v} \times 100 = 3\left(\frac{\Delta r}{r} \times 100\right)$

$\Rightarrow \frac{\Delta v}{v} \times 100 = 3(1\%)$

$\Rightarrow \frac{\Delta v}{v} \times 100 = 3\%$

10) The parentage error in the mass and speed are 2% and 3% respectively. What is the maximum error in kinetic energy calculate using these quantities.
A) Given:-
$\frac{\Delta m}{m} \times 100 = 2\%$
$\frac{\Delta v}{v} \times 100 = 3\%$
But K.E = $\frac{1}{2}mv^2$
i.e, K.E $\alpha\ mv^2$
$\Rightarrow \frac{\Delta KE}{KE} \times 100$
$\Rightarrow \frac{\Delta m}{m} \times 100 + 2\frac{\Delta v}{v} \times 100$

3. MOTION IN A STRAIGHT LINE

1) The states of motion are relative explain?
A) Motion is relative a person standing in a moving bus is at rest with respect to bus and is in motion with respect to observer.

2) How is the average velocity different from instantaneous velocity?
A) Average velocity is defined as the ratio of total displacement to the total time.
Velocity of a particle at a particular instant of time is known as instantaneous velocity.
Incase of uniform motion instantaneous velocity = average velocity

3) Give an example where the velocity of an object is zero but the acceleration is not zero?
A) For a body vertically projected, it reaches maximum height velocity v = 0, acceleration due to gravity 'g' acts on it.

4) A vehicle travels half the distance 'L' with speed v_1 and the other half with speed v_2 . what is the average velocity?
A) Average speed = $\frac{Total\ distance}{Total\ time}$
$s_1 = \frac{L}{2}; t_1 = \frac{L}{2v_1}$
$s_2 = \frac{L}{2}; t_2 = \frac{L}{2v_2}$

(v) = $\frac{\frac{L}{2}+\frac{L}{2}}{\frac{L}{2v_1}+\frac{L}{2v_2}} = \frac{\frac{2L}{2}}{\frac{L}{2}\left[\frac{1}{v_1}+\frac{1}{v_2}\right]}$

$[v] = \frac{2}{\left[\frac{v_1+v_2}{v_1v_2}\right]}$

$\boxed{[v] = \frac{2v_1v_2}{v_1+v_2}}$


4. MOTION IN A PLANE

1) The vertical component of a vector is equal to its horizontal component. What is the angle made by the vector with x-axis?
A) Let the vector is $\bar{A}$
Vertical component of $\bar{A}$ = A sinθ
Horizontal component of $\bar{A}$ = A cosθ
When θ is the angle with x -axis
Given A sinθ = A cos θ
$\Rightarrow \frac{\sin\theta}{\cos\theta} = 1 \Rightarrow Tan\theta = 1$
$\therefore \boxed{\theta = 45}$

2) A vector $\bar{v}$ makes an angle with the horizontal the vector is rotated through an angle α. Does this rotation change the vector $\bar{v}$?
A) Magnitude remains constant direction changes for any value of α other than 2Tv, 4Tv, 6Tv......

3) Two forces of magnitude 3 units and 5 units acts at 60° with each other what is the magnitude of their resultant?
A) Given $|P| = 3$ $|\bar{Q}| = 5, Q = 60^o$
Magnitude of resultant
R = $\sqrt{P^2 + Q^2 + 2PQ\cos\theta}$
R = $\sqrt{3^2 + 5^2 + 2.3.5\cos 60}$
R = ≠ units

4) $\bar{A} = i + j$ what is the angle between the vectors and x -axis
A) $\bar{A} = i + j$
If α is the angle made with x - axis



Tanα = $\frac{AY}{AX} = 1$ $\boxed{\alpha = 45^o}$

5) If $\bar{P} = 2i + 4j + 14K$ and $\bar{Q} = 4i + 4j + 10K$. Find the magnitude of $\bar{P} + \bar{Q}$?
A) $\bar{P} + \bar{Q} = (Q + 4)i + (4 + 4)j + (10 + 14)K$
$\bar{P} + \bar{Q} = 6i + 8j + 24K$
Magnitude of P + Q = $|\bar{P} + \bar{Q}|$
= $\sqrt{36 + 64 + 576}$
= $\sqrt{676}$
= 26 units

6) Can vector of magnitude zero have non zero components?
A) A vector of magnitude zero cannot have non zero components magnitude of a vector is,
If $\bar{a} = axi + ayj + az\bar{K}$ then its magnitude is
$a = \sqrt{a^2x + a^2y + a^2z}$ Here $a = 0$ only when $ax = 0, ay = 0, az = 0$

7) What is the acceleration of a projectile at the top of its trajectory ?
A) Acceleration of a projectile at the top of its trajectory is equal to acceleration due to gravity (g) .

8) When two right angled vectors of magnitude 7 units and 24 units combine, what is the magnitude of their resultant?
A) Let $|\bar{P}| = 7$ $|\bar{Q}| = 24$
Given , angle between $\bar{P}$ and $\bar{Q}$, $\theta = 90^o$
Magnitude of their resultant,
R = $\sqrt{P^2 + Q^2 + 2PQ\cos\theta}$
R = $\sqrt{7^2 + 24^2 + 2\cdot 7\cdot 24\cos 90^0}$
R = $\sqrt{625}$
R = 25 units

ఏ దారి ఎటుపోతుందో...?

- ఆర్ అండ్ బీ, పీఆర్ శాఖల నిర్లక్ష్యం
- అయోమయంలో వాహనదారులు
- కనిపించని సూచిక బోర్డులు

పెద్దేముల్: రహదారులు నాగరికతకు చిహ్నాలు. కానీ అటు రోడ్లు మరియు భవనాల శాఖ, ఇటు పంచాయతీరాజ్ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో పలు చోట్ల ప్రయాణికులు, వాహనదారులు అయోమయ పరిస్థితులను ఎదుర్కొనే అవకాశాలు ఏర్పడ్డాయి. సంబంధిత శాఖల అధికారులు రహదారులపై ప్రయాణీకులకు, వాహనదారులకు అవగాహన, సౌలభ్యం కోసం సూచిక బోర్డులు ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. అయితే కొన్ని చోట్ల ప్రధాన రహదారులపైనే సూచికబోర్డులు కనిపించడం లేదు. అంతేగాకుండా ప్రధాన రహదారులపై ఉండే సూచిక బోర్డులు అంతర్గత దారులపై ఏర్పాటు చేయలేదు. దీంతో ఏ దారి ఎటుపోతుందో తెలియని అయోమయ పరిస్థితి నెలకొంది. పెద్దేముల్ మండలానికి సంబంధించి కందనెల్లి తండా నుంచి తుర్మామిడి వరకు 20 కిలోమీటర్లు, కందనెల్లితండా నుంచి కోట్‌పల్లి వరకు 20 కిలోమీటర్ల రహదారి ఉంది. ప్రధాన రహదారులైన తుర్మామిడి, దానిపక్కనే ఉండే కుంచారం గ్రామాల మీదుగా జహీరాబాద్ వరకు రోడ్డు సదుపాయం ఉంది. అంతేగాకుండా పెద్దేముల్, కోట్‌పల్లి మీదుగా సంగారెడ్డి, పటాన్‌చెరు ప్రాంతాలకు రోడ్డు మార్గం ఉంది. అంతర్గతంగా మారేపల్లి నుంచి మదనంతాపూర్ 13 కిలోమీటర్లు, వికారాబాద్–తాండూరు మధ్యన మన్‌సాన్‌పల్లి నుంచి కందనెల్లి వరకు 8 కిలోమీటర్లు, తట్టేపల్లి నుంచి అడ్కిచర్ల మీదుగా జిన్‌గుర్తి వరకు 17 కిలోమీటర్ల దూరం ఆర్‌అండ్‌బీ రోడ్లు ఉన్నాయి. పెద్దేముల్‌నుంచి మంబాపూర్ వరకు సుమారుగా 5 కిలోమీటర్లు, పెద్దేముల్ నుంచి పెద్దేముల్ తండా మీదుగా సిద్దన్నమడుగుతండా వరకు 10 కిలోమీటర్లు, పెద్దేముల్ నుంచి గోపాల్‌పూర్ మీదుగా నాగులపల్లి వరకు 6 కిలోమీటర్లు, ఇందూర్ నుంచి గోపాల్‌పూర్ వరకు సుమారుగా 7 కిలోమీటర్లు, గాజీపూర్ నుంచి గొట్లపల్లి వరకు 2.5 కిలోమీటర్లు, మంబాపూర్ నుంచి రుక్మాపూర్ వరకు 1.5 కిలోమీటర్ల పంచాయతీ రాజ్ బీటీ రోడ్లు ఉన్నాయి. అంతేగాకుండా మండలంలో బీటీ రోడ్లు, ఫార్మేషన్ రోడ్లు, సీసీ రోడ్లు కలిపి మొత్తంగా 147 కిలోమీటర్ల దూరం రోడ్లు ఉన్నాయి.



పెద్దేముల్-మంబాపూర్ దారిలో నాలుగు దారులున్న రోడ్డు



కందనెల్లి ఎక్స్ రోడ్డులో కనిపించని సూచిక బోర్డులు

పంచాయతీరాజ్, ఆర్‌అండ్‌బీ రోడ్లకు సంబంధించి ప్రధాన రహదారి నుంచి గ్రామాలకు వెళ్లే రోడ్ల వద్ద ఎలాంటి సూచిక బోర్డులు ఏర్పాటు చేయలేదు. ఒకేసారి రెండు, మూడు లేదా నాలుగు రోడ్ల కూడలి వచ్చిందంటే కొత్తగా వెళ్లే వాహనదారులు నానా ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ఏ దారి ఎటుపోతుందో తెలియక తికమక పడుతున్నారు. మంబాపూర్ నుంచి జనగాం మీదుగా మారేపల్లి వరకు, మంబాపూర్ నుంచి బండపల్లి గేటు నుంచి పెద్దేముల్ వరకు ఎక్కడా సూచికబోర్డులు ఏర్పాటు చేయలేదు. బండపల్లి గేటు వద్ద నాలుగు దారులు ఉండగా...అందులో ఒకటి ఖానాపూర్, మరొకటి బండపల్లి, ఇంకొకటి పెద్దేముల్, జనగాం దారులున్నాయి. ఇక్కడ కూడా ఏ దారి ఎటుపోతుందో తెలిపే సూచికబోర్డులు లేవు. పెద్దేముల్ నుంచి పెద్దేముల్ తండా మీదుగా, పెద్దేముల్ నుంచి గోపాల్‌పూర్ మీదుగా నాగులపల్లి, సిద్దన్నమడుగు తండాల వైపు వెళ్లే దారిలో కూడా సూచిక బోర్డులను ఏర్పాటు చేయలేదు. అంతర్గత రోడ్లకు ఏ ఒక్క చోట కూడా సూచిక బోర్డులు లేవు.

కందనెల్లితండా ఎక్స్‌రోడ్డులో...

తాండూరు నుంచి జహీరాబాద్, తాండూరు నుంచి సంగారెడ్డి వెళ్లేదారిలోనున్న కందనెల్లి ఎక్స్‌రోడ్డు వద్ద ఎలాంటి సూచిక బోర్డులు లేవు. దీంతో దూర ప్రాంతాల ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం డబుల్ రోడ్డు ఏర్పాటుచేయడంతో ఎక్స్ రోడ్డు విశాలంగా మారింది. సంబంధిత అధికారులు దూరప్రాంతాల సౌలభ్యం కోసం సూచికబోర్డులను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని వాహనదారులు పేర్కొంటున్నారు.

బోర్డులు ఏర్పాటు చేస్తాం: సిద్దార్థ, పంచాయతీరాజ్ ఏఈ

అవసరమున్న చోట్ల సూచిక బోర్డులను ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నాము. త్వరలోనే ఆయా ప్రాంతాల్లో వాహనదారుల సౌకర్యం కోసం సూచిక బోర్డులు ఏర్పాటు చేయబోతున్నామన్నారు.

సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులు

టీపీయూఎస్ క్యాలెండర్ ఆవిష్కరణలో డీఎస్పీ రామచంద్రుడు

తాండూరు టౌన్: తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తాండూరు, యాలాల, బషీరాబాద్, పెద్దేముల్ మండలాల 2018 క్యాలెండర్‌ను శుక్రవారం తాండూరు పట్టణంలో డీఎస్పీ రామచంద్రుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీఎస్పీ రామచంద్రుడు మాట్లాడుతూ సమాజ నిర్మాతలైనటువంటి ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేయాలన్నారు. విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపేలా విద్యాబోధన చేయాలని పేర్కొన్నారు. పాఠశాలల్లో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే సాధ్యమైనంతవరకు పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో టీపీయూఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డి.రాములు, జిల్లా గౌరవ అధ్యక్షుడు ఆనందం, కోశాధికారి జనార్ధన్‌రెడ్డి, తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నేతలు లక్ష్మికాంతు, నరహరిరెడ్డి, మహేష్, చంద్రశేఖర్, షఫీ, లక్ష్మారెడ్డి, రాజేష్, మాణిక్‌రావు, ప్రభాకర్‌రావు, శ్రీనివాస్, హన్మప్ప, గోపాల్, బీజేపీ నేతలు పటేల్ విజయ్‌కుమార్, కృష్ణముదిరాజ్, బాలి శివకుమార్ ఉన్నారు.



టీపీయూఎస్ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న డీఎస్పీ రామచంద్రుడు, ఉపాధ్యాయులు

తీసుకున్న అప్పులు కట్టి తిరిగి పొందండి

– బ్యాంకు, ఐకేపీ అధికారుల విజ్ఞప్తి

బషీరాబాద్: డ్వాక్రా మహిళలు తీసుకున్న అప్పులు చెల్లించి తిరిగి పొందాలని ఎస్‌బీఐ అధికారులు, ఐకేపీ సిబ్బంది డ్వాక్రా మహిళలను కోరారు. శుక్రవారం మండల పరిధిలోని జీవన్గి గ్రామానికి వెళ్లి అప్పులు తీసుకున్న డ్వాక్రా సంఘం సభ్యులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలు తమ కాళ్లపై నిలబడాలనే ఉద్దేశ్యంతో తక్కువ వడ్డీకి బ్యాంకుల ద్వారా అప్పులు ఇచ్చి ప్రోత్సహిస్తుంటే, అప్పులు తీసుకొని తిరిగి చెల్లించకపోవడం సరైన పద్ధతి కాదని డ్వాక్రా మహిళలకు సూచించారు. తీసుకున్న అప్పులు చెల్లిస్తే అంతకంటే ఎక్కువ మొత్తంలో అప్పులు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని వారు పేర్కొన్నారు. పంటలు చేతికి వచ్చాయి అప్పులు చెల్లించి తిరిగి పొందాలని తెలిపారు. కార్యక్రమంలోఎస్‌బీఐ మేనేజర్ విద్యాసాగర్‌రెడ్డి, ఐకేపీ ఏపీఎం శేఖర్, సీసీలు కృష్ణ, బీమ్యానాయక్, తదితరులు ఉన్నారు.



డ్వాక్రా మహిళలకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

8న స్వచ్ఛ సర్వేక్షణ్‌పై ఢిల్లీ బృందం పర్యవేక్షణ



మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్లు

తాండూరు టౌన్: తాండూరు మున్సిపల్‌లోని పలు వార్డులను 8వ తేదీ స్వచ్ఛసర్వేక్షణపై ఢిల్లీ (కేంద్ర) బృందం క్షేత్ర పర్యటనలో భాగంగా పరిశీలించనున్నట్లు తాండూరు మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్లు తెలిపారు. శుక్రవారం తాండూరు మున్సిపల్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ పట్టణంలోని శానిటేషన్‌పై ప్రత్యేక పరిశీలన చేపట్టి దేశంలోని 4441 మున్సిపాల్‌టీల్లో స్వచ్ఛత పాటిస్తున్న మున్సిపల్‌కు అవార్డును అందజేయనున్నట్లు తెలిపారు. అందుకు తాండూరు మున్సిపల్ పరిధిలోని ప్రజలందరూ శానిటేషన్ విషయంలో శ్రద్ధ వహించాలని సూచించారు. చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా మున్సిపల్ వాహనాల్లోనే వేయాలని సూచించారు.ఎక్కడైనా సమస్య ఉంటే సంబంధిత మున్సిపల్ సిబ్బందికి, అధికారులకు తెలుపాలన్నారు.

రాజ్యసభలోని వాహన బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలి



ధర్నా చేస్తున్న ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులు

తాండూరు టౌన్: రాజ్యసభలోని వాహన బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం తాండూరు ఆర్టీసీ డిపో ముందు తెలంగాణ మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులు గేటు ధర్నా చేశారు. ఈ సందర్భంగా తాండూరు ఆర్టీసీ డిపో టీఎంయూ అధ్యక్షుడు శేఖర్, కార్యదర్శి గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఏప్రిల్ నుంచి ఇవ్వాల్సిన జీతభత్యాల సవరణను వెంటనే అమలు చేయాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని కోరారు. ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులు ఐక్యంగా ఉంటూ హక్కుల సాధనకు తోడ్పాటు అందించాలని సూచించారు.

పెద్దేముల్‌లో మార్మోగిన అయ్యప్ప శరణుఘోష



పూజలో పాల్గొన్న జడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డి

పెద్దేముల్: పెద్దేముల్‌లో శుక్రవారం అయ్యప్పస్వామి శరణుఘోషతో మార్మోగింది. టీఆర్‌ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు డీవై నర్సింహులు కుటుంబ సభ్యులు ఏర్పాటుచేసిన మహాపడిపూజ కార్యక్రమంలో అయ్యప్ప మాలధారణ స్వాములు, శివ మాలధారణ స్వాములు పెద్దఎత్తున పాల్గొని భక్తిశ్రద్ధలతో స్వామి పాటలు పాడారు. జడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డి పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీవై నర్సింహులు, ఆయన కుటుంబసభ్యులు చైర్‌పర్సన్‌ను సన్మానించారు. అదేవిధంగా అయ్యప్ప, శివస్వాములను కూడా శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా పశుగణాభివృద్ధి సంఘం చైర్మన్ గాజీపూర్ నారాయణరెడ్డి, ఎంపీపీ వాణిశ్రీ, కోట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పడగల్ల బుజ్జమ్మ, టీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోహీర్ శ్రీనివాస్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి పొట్టిపల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ విద్యాసాగర్, ఉపసర్పంచ్ ద్యావరి విష్ణువర్ధన్‌రెడ్డి, వివిధ పార్టీలకు చెందిన మండల నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

7న ఖుధావంద్‌పూర్‌లో క్రికెట్ టోర్నమెంట్

పరిగి రూరల్ : ఖుదావంద్‌పూర్ గ్రామంలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఈనెల 7న క్రీ.శే. ఎస్. నరసింహరాజు స్మారక క్రికెట్ టోర్నమెంట్ పోటీలను నిర్వహిస్తున్నట్లు శుక్రవారం నిర్వాహకులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ టోర్నమెంట్ విన్నర్‌గా నిలిచిన వారికి 10 వేలు, రన్నర్‌గా నిలిచిన వారికి 5 వేలు ఇవ్వడం జరుగుతుందన్నారు ఆసక్తిగల క్రీడాకారులు తమ టీంను, పేర్లను నమోదు చేసుకొవాలని సూచించారు. మరిన్ని వివరాలకు నిర్వాహకులు 8790599215, 9618420310,9550918140 నంబర్లకు సంప్రదించాలని వారు కొరారు.

ప్రాణాలు పోతేగాని స్పందించరా?

- రెండేండ్లుగా ముందుకు సాగని రోడ్డు నిర్మాణ పనులు
- గత యేడాది చెరుకు లారీ బోల్తాపడి ఐదు మేకలు మృతి
- పనులు పూర్తి చేయాలంటున్న ప్రజలు



గోతులు పడిన తొరుమామిడి ఆర్అండ్‌బీ రోడ్డు

బంట్వారం : ఓ వైపు ప్రభుత్వం బంగారు తెలంగాణ దిశగా అడుగులు వేస్తుంటే, కొంతమంది అధికారుల చర్యలతో ఆశయం కాస్త వెనకడుగు వేస్తున్నది. రాష్ట్రంలో రహదారులను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం కోట్లాది నిధులను వెచ్చిస్తుంది. రోడ్ల టెండర్లను దక్కించుకున్న కాంట్రాక్టర్ల చర్యలతో అభివృద్ధి కాస్తా ముందుకు సాగడం లేదు. ఇందుకు తాజాగా తాండూరు-తొరుమామిడి ఆర్అండ్‌బీ రోడ్డు నిర్మాణానికి గాను ప్రభుత్వం గత మూడేండ్ల క్రితమే సుమారు రూ.26 కోట్ల నిధులు మంజూరు చేసింది. రోడ్డు నిర్మాణాన్ని టెండర్ దక్కించుకున్న కాంట్రాక్టర్ పనులు చేయడంలో రెండేండ్లుగా నాన్చుతున్నాడు. రోడ్డంత గుంతలమయమైపోయి నడిచేందుకు వీలు లేకుండా మారింది. ఇంత దౌర్భాగ్యస్థితిలో ఉన్నా కనీసం పట్టించుకునే అధికారులు కరువయ్యారని ప్రజలు మండిపడుతున్నారు. గుంతలు, గోతులపడిన రోడ్డుపై ప్రయాణిస్తూ 'ప్రాణాలు పోతేగాని స్పందించరా?' అంటు వారు ప్రశ్నిస్తున్నారు. సుమారు 25 కిలోమీటర్ల దూరం ఉన్న ఈ రోడ్డు నిర్మాణాన్ని కొంతమంది సబ్ కాంట్రాక్టర్‌లు తీసుకొని, పనులు చేయడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. అయితే తొరుమామిడి వద్ద ఉన్న సుమారు 3 కిలోమీటర్ల రోడ్డును గత యేడాది సబ్ కాంట్రాక్టర్ ఒకరు పనులు చేసేందుకు ముందుకు వచ్చారు. గ్రామ ప్రధాన చౌరస్తా నుంచి కర్ణాటక సరిహద్దు వరకు కనిష్టంగా సైకిల్ సైతం వెళ్లలేని పరిస్థితిలో గోతులు, గతుకులు పడి ఉంది. ఈ రోడ్డును ఎందుకు పట్టించుకోవడం లేదని గత యేడాది పలుమార్లు స్థానిక సర్పంచ్ మొగులయ్య మండల సర్వసభ్య సమావేశంలో అధికారులపై మండిపడ్డారు. నెల రోజుల్లో పూర్తి చేయిస్తామని అప్పట్లో ఏఈలు చెప్పారు. అయినా పనులు మాత్రం ప్రారంభించలేదు. గోతులు పూడ్చ లేదు. సమావేశంలో అధికారుల తీరును ఎండగట్టిన పక్షం రోజుల్లోనే ఓ చెరుకు లారీ రాత్రి 7 గంటల ప్రాంతంలో గ్రామ నడిబొడ్డులోనే బోల్తా పడింది. ఈ ఘటనలో ఎర్రదాని సామేల్‌కు చెందిన ఐదు మేకలు చనిపోగా, ఎడ్లబండితో పాటు ఓ బైక్ ధ్వంసమైంది. దీంతో ఆ కుటుంబానికి సుమారు రూ 1.50 లక్షలు నష్టం జరిగింది. అక్కడే ఉన్న దానేల్ కుటుంబ సభ్యులు తృటిలో తప్పించుకున్నారు. ఇంతటి ప్రమాదకర స్థితిలో ఉన్నా కాంట్రాక్టర్ మాత్రం రెండేండ్లుగా నిర్మాణ పనులు చేయడం లేదు. ఇప్పటికీ నామమాత్రంగా రోడ్డును పిక్కింగ్ చేసి వదిలేసి ఆరునెలలు గడుస్తున్నది. అయినాఎలాంటి పురోగతి లేదు. రోడ్డుపై వెళ్లాలంటే దుమ్ములో వెళ్లాల్సి వస్తున్నది. ప్రతిరోజు ఈ రోడ్డుపై కోహీర్, జహీరాబాద్, హైదారాబాద్ వెళ్లే బస్సులు, సంగారెడ్డి షుగర్ ఫ్యాక్టరీకి వెళ్లే చెరుకులారీలు, ఆటోలు వెళ్తుంటాయి. ఏదైనా ప్రమాదం జరిగినా ఎవరూ బాధ్యులని ప్రయాణికులు, వాహనదారులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఎలాంటి ప్రమాదాలు చోటు చేసుకోక ముందే రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

ఇంకెన్ని ప్రాణాలు పోతాయో?

-ఎండీ తోఫీక్, తొరుమామిడి



గుంతల రోడ్డుపై ప్రయాణించాలంటే భయమేస్తుంది. రోడ్డు నిర్మించే నాటికి ఎన్ని ప్రాణాలు పోతాయో అర్థం కావడం లేదు. ప్రభుత్వం అన్ని విధాలుగా నిధులు ఇస్తున్నా గుత్తేదారులు మాత్రం పనులు చేయడం లేదు. దీన్ని బట్టి ఎంత నిర్లక్ష్యమో తెలుస్తున్నది. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు పనులను పూర్తి చేయాలి. ప్రజల ప్రాణాలను కాపాడాలి.

అధికారులు పట్టించుకోవట్లేదు..

-చింతకింది మొగులయ్య సర్పంచ్, తొరుమామిడి

రోడ్డు పూర్తిగా గోతులు పడి నడిచేందుకు రాకుండా మారింది. రోడ్డుపై వెళ్లాలన్నా వాహనాలు వెళ్లలేకపోతున్నాయి. ప్రధానంగా ఇప్పుడు చెరుకు లారీలు వెళ్తున్నాయి. డ్రైవర్‌లు ఎంతో భయంతో లారీలను నడుపుతున్నామని నా దృష్టికి తీసుకువచ్చారు. గత యేడాది సైతం అధికారులకు చెప్పినా ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయింది. ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయి. రాత్రిల్లో బైక్‌లపై వెళ్లేవారంతా తరుచుగా కింద పడుతున్నారు. ఈ విషయం ఎవరికి చెప్పుకోవాలో తెలియడం లేదు. కాంట్రాక్టర్ ఎందుకు పనులు చేయరని గ్రామస్తులంతా నా వద్దకు వచ్చి మొరపెడుతున్నారు. దీనిపై అధికారులు స్పందించి పనులు వెంటనే చేయిస్తే బాగుంటుంది.

లారీ తగిలి విరిగిన స్తంభాలు

-అంధకారంలో ఐదు గ్రామాలు

బషీరాబాద్ : కరెంట్ తీగలకు టిప్పర్ తగలడంతో కరెంట్ స్తంభాలు విరిగిన సంఘటనలో ఐదు గ్రామాల్లో అంధకారం నెలకొన్నది. రూ. లక్ష నష్టం జరిగింది. ఈ సంఘటన శుక్రవారం రెడ్డిఘణపూర్ పంచాయతీ పరిధిలోని కంసాన్‌పల్లి గ్రామంలో జరిగింది. విద్యుత్ శాఖ ఏఈ సందీప్ పాటిల్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కంసాన్‌పల్లి గ్రామ రోడ్డు నిర్మాణంలో భాగంగా తాండూరు నుంచి కంకర తీసుకుని వచ్చిన టిప్పర్ లారీ కంకరను ఖాళీ చేసి వెళ్తున్న సమయంలో డ్రైవర్ నిర్లక్ష్యంతో జాక్ దించకుండా టిప్పర్‌ను తోలడంతో రోడ్డు పైభాగంలో ఉన్న కరెంట్ వైర్లకు టిప్పర్ బాడీ తగలడంతో దాదాపు 12 కరెంట్ స్తంభాలు విరిగి వైర్లు చెల్లాచెదురుగా పడిపోయాయి. దీంతో కాశీంపూర్, బాద్లాపూర్, గొట్టిగఖుర్దు, గొట్టిగకలాన్, బాద్లాపూర్‌తాండ ఐదు గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. టిప్పర్ ఢీకొన్న కారణంగా రూ. లక్ష వరకు నష్టం జరిగిందని ఏఈ తెలిపారు. అంతేకాకుండా విద్యుత్ కార్యాలయంలో బ్రేకర్ ట్రిప్ కావడంతో పెద్ద ప్రమాదం తప్పినట్లయిందన్నారు. సాధ్యమైనంత త్వరగా మరమ్మతులు చేసి కరెంట్‌ను పునరుద్ధరిస్తామన్నారు.

అనారోగ్యంతో చౌడాపూర్ వీర్‌ఏ మృతి





జంగయ్య(ఫైల్).. కుటుంబసభ్యులకు రూ.10వేల చెక్కు అందజేస్తున్న ఆర్‌ఏ అనంతసేన్‌రావు

కులకచర్ల : చౌడాపూర్ గ్రామానికి చెందిన వీఆర్ఏ జంగయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న జంగయ్య శుక్రవారం మృతి చెందగా అంత్యక్రియల కోసం ప్రభుత్వం ద్వారా 10వేల రూపాయలు గిర్దావర్ అనంతసేన్‌రావు, పంచాయతీ కార్యదర్శి నిరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి రావాల్సిన బెనిఫిట్స్ అందేవిధంగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏల సంఘం అధ్యక్షుడు నర్సింహులు, కార్యదర్శి భీమన్న, నాయకులు బందయ్య, సంగప్ప, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

50 వేల విలువ చేసే మొక్కజొన్న పంట దగ్ధం



మంటలు ఆర్పుతున్న ఫైర్ సిబ్బంది

పరిగి రూరల్ : గాలికి రాపిడితో విద్యుత్ వైర్లకు నిప్పు రావడంతో నిప్పురవ్వలు మొక్కజొన్న పంట కుప్పపై పడి 50 వేల విలువ పంట దగ్ధమైంది. ఈ సంఘటన పరిగి మండలంలోని రంగాపూర్ గ్రామంలో శుక్రవారం జరిగింది. బాధిత రైతు అంజిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. తన మూడు ఎకరాల పొలంలో సాగు చేసిన మొక్కజొన్న పంటను ఇటీవల తెప్పి పొలం మధ్యలో గుప్పగా వేశాడు. శుక్రవారం మధ్యాహ్నం సమయంలో పొలంలో ఉన్న విద్యుత్ వైర్లు గాలికి రెండువైర్లు కలువడంతో రాపిడికి నిప్పురవ్వలు వచ్చి మొక్కజొన్న పంటపై పడ్డాయి. ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. ఫైర్ సిబ్బందికి సమచారం అందించడంతో వెంటనే అక్కడికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలు ఆర్పివేశారు. అప్పటికే 50 వేల విలువ చేసే మొక్కజొన్న పంట దగ్ధం కావడంతో పాటుగా కంది పంట కొంతవరకు కాలిపోయింది. ప్రభుత్వం రైతు అంజిరెడ్డిని ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారిగా వసంతకుమారి



మంత్రి మహేందర్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి వసంతకుమారి

వికారాబాద్, కలెక్టరేట్ : వికారాబాద్ జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారిగా వసంతకుమారి నియమితులయ్యారు. ఇక్కడ పని చేసిన అధికారి సుబ్బారావు బదిలీపై వెళ్లడంతో వసంతకుమారిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈమె చేవెళ్ల డివిజన్ పశుసంవర్ధక శాఖలో పని చేసి పదోన్నతిపై వికారాబాద్ జిల్లా అధికారిగా విధుల్లో చేరారు. ఈ సందర్భంగా వసంతకుమారి మంత్రి మహేందర్‌రెడ్డిని శుక్రవారం ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. మంత్రి మాట్లాడుతూ జిల్లాలో అమలవుతున్న పశుగణాభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం చేయాలని సూచించారు.

వీఆర్ఏ హత్యపై నిరసన

బషీరాబాద్ : కామారెడ్డి జిల్లాలో ఇసుక మాఫియా వీఆర్ఏను హత్య చేయడంపై మండల వీఆర్ఏలు తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వీఆర్ఏల సంఘం అధ్యక్షుడు అనంతయ్య మాట్లాడుతూ ప్రభుత్వాన్ని, ప్రజలకు వారధిగా పనిచేస్తున్న వీఆర్ఏలను కొందరు అక్రమార్కులు వీఆర్ఏలపై దాడులు చేస్తున్నారని, వినకపోతే హత్యలు చేస్తూ వీఆర్ఏల కుటుంబాలను రోడ్డున పడేస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని, వీఆర్ఏలకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాత్రి, పగలనక ఉద్యోగాలు చేస్తుంటే తమపై దాడులు చేయడం ఎంతవరకు సమంజసమని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమంగా డబ్బుల సంపాదనకు మరిగిన ఇసుక మాఫియా ఆగడాలను అరికట్టాలన్నారు. ప్రభుత్వం వీఆర్ఏలకు ఉద్యోగ భద్రత కల్పించి, వీఆర్ఏలపై దాడులు చేస్తే కఠినమైన శిక్షపడేలా చట్టం చేయాలన్నారు. అనంతరం సీనియర్ అసిస్టెంట్ రాజుకు వినతిపత్రం ఇచ్చారు. వీరికి వీఆర్వోలు మద్దతు పలికారు. నిరసన వ్యక్తం చేసిన వారిలో కార్తీక్, గోవింద్, బాలప్ప, ముస్తఫ, ఖాజామియ, అనురాధ, రాజమణి, నర్సమ్మ, వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు చదువే వ్యసనం కావాలి

-అపోలో దవాఖాన ఎండీ సంగీత



దుప్పట్లు అందుకున్న విద్యార్థులతో సంగీతారెడ్డి

నవాబుపేట : విద్యార్థులకు చదువే వ్యసనం కావాలని అపోలో దవాఖాన ఎండీ సంగీత అన్నారు. గురువారం రాత్రి మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతిగృహం విద్యార్థులకు స్వచ్ఛందంగా దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థి దశలో క్రమశిక్షణతో ఉండగలిగితే అదే జీవితంలో అందలాన్ని ఎక్కిస్తుందన్నారు. వసతి గృహంలో ఉండే విద్యార్థులు దాదాపుగా నిరుపేద కుటుంబానికి చెందినవారై ఉంటారని, ఈ నేపథ్యంలో కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. స్థానిక సర్పంచ్ జంగయ్య మాట్లాడుతూ నిరుపేద విద్యార్థులకు ఉచితంగా ఖరీదైన దుప్పట్లు పంపిణీ చేయడం విశేషమన్నారు. ఈ సందర్భంగా ఆయన ఎండీ సంగీతకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో రాఘవేంద్రచారి, వార్డెన్ రాజేశ్వర్, స్వచ్ఛంద కార్యకర్తలు రాములు, జాన్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు..

ప్రత్యేక సెన్సర్ పార్క్

ఐదు బ్లాక్‌లతో ప్రత్యేకంగా నిర్మాణం

అన్నిరకాల వైకల్యాలకు చికిత్సలు

మలక్‌పేట: నల్గొండ చౌరస్తాలోని వికలాంగుల సహకార సంస్థ ఆవరణలో 1.77కోట్ల వ్యయంతో వికలాంగులకోసం దేశంలోనే మొట్ట మొదటిసారిగా నిర్మించిన వికలాంగుల సెన్సర్ పార్కు(జాతీయ ఉద్యానవనం) వికలాంగులకు విజ్ఞాన, వినోద కేంద్రంగానే కాకుండా ఆరోగ్యకేంద్రంగా కూడా ఉపయోగపడనుంది. వికలాంగులకు అన్ని విధాల సౌకర్యవంతంగా ఉండేలా నిర్మించిన ఈ పార్కులో దివ్యాంగులకు కావాల్సిన అన్ని సదుపాయాలను సమకూర్చారు. పార్కు మధ్యలో వినోద కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు ప్రత్యేక ఆడిటోరియాన్ని ఏర్పాటుచేశారు. ప్రత్యేక వాక్ వేలు, వికలాంగులంతా ఒకేచోట కూర్చొని వారి అనుభవాలను పంచుకునేందుకు, వినోదాత్మక కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు వీలుగా ప్రత్యేక ఆడిటోరియాన్ని ఏర్పాటుచేశారు. ఈ పార్కులోకి అడుగిడగానే కుడివైపున అంధుల ఆరాధ్య దైవమైన లూయిస్ బ్రెయిల్ విగ్రహాన్ని ఏర్పాటుచేశారు. ఐదు బ్లాక్‌లు, ప్రత్యేక థెరపీ సెంటర్లతో నిర్మించిన ఈ పార్కులో అంగవైకల్యం కలవారితోపాటు బధిరులు, అంధుల చికిత్సకు కావాల్సిన అన్నిరకాల థెరపీలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. తద్వారా దివ్యాంగులు వారి ఆరోగ్యసమస్యలను త్వరగా పరిష్కరించుకోవచ్చు. ఈ సెన్సర్‌పార్కును దేశంలోనే మొదటిది కావడం గమనార్హం. 31 జిల్లాల నుంచి వచ్చే దివ్యాంగులకు కావాల్సిన కౌన్సెలింగ్ నిర్వహించి, వారి వయస్సు, అంగవైకల్యాన్ని బట్టి శిక్షణను ఇస్తారు. ఇది దివ్యాంగులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.



నల్గొండ క్రాస్‌రోడ్‌లో దివ్యాంగుల పార్కులోని పరికరాలను పరిశీలిస్తున్న మంత్రులు నాయిని, కేటీఆర్ తదితరులు

వైకల్యస్థాయిని గుర్తించి చికిత్స..

బహుళ వైకల్యం, నరాల బలహీనత కలవారికి శారీరక వ్యాయామ థెరపీలు నిర్వహించి సరిదిద్దుతారు. శారీరక, మానసిక వికలాంగులు, అంధులు, వినికిడి లోపం, మూగ బధిరులకు వైకల్య స్థాయిని గుర్తించి వాటి ఆధారంగా లోపాల సవరణకు నిపుణులైన వైద్యుల వద్దకు పంపించటం, సకలాంగుల మాదిరిగా వికలాంగులు కూడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా పార్కులో విహరించేవిధంగా పార్కును నిర్మించారు. దివ్యాంగులు వారి ప్రతిభా పాటవాలను ప్రదర్శించుకునేందుకు వేధికను ఏర్పాటుచేశారు. దివ్యాంగుల జీవితాల్లో చాలా సంతోషకరమైన రోజు.

–చెరుకు నాగభూషణం(ఫెడ్ ప్రధాన కార్యదర్శి)





సాహెబ్‌నగర్‌లో రిజర్వాయర్ల ప్రారంభోత్సవ సభలో ప్రసంగిస్తున్న మంత్రి కేటీఆర్. చిత్రంలో మంత్రి మహేందర్‌రెడ్డి, ఎంపీ మల్లారెడ్డి, నగర మేయర్ బొంతు రామ్మోహన్, ఎమ్మెల్యేలు తీగల కృష్ణారెడ్డి, ఆర్ కృష్ణయ్య, డిప్యూటీ మేయర్ ఫసియుద్దీన్, ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, జలమండలి ఎండీ దానకిశోర్ తదితరులు



మలక్‌పేటలో ఇండోర్ స్టేడియం ప్రారంభిస్తున్న మంత్రి కేటీఆర్

జూన్ కల్లా.. ఎల్‌బీనగర్ మెట్రో



సాహెబ్‌నగర్‌లోని రిజర్వాయర్

డబుల్ బెడ్‌రూం ఇండ్లలో దివ్యాంగులకు 3%

ప్రత్యేక ఐటీ పార్క్ ఏర్పాటు

తాగునీటి తరహాలోనే డ్రైనేజీ వ్యవస్థ ప్రక్షాళన

ఎల్బీనగర్‌లో రిజిస్ట్రేషన్ల సమస్యను పరిష్కరిస్తాం

అర్బన్ మిషన్ భగీరథ ప్రారంభోత్సవంలో మంత్రి కేటీఆర్

సైదాబాద్/మలక్‌పేట/వనస్థలిపురం, నమస్తే తెలంగాణ: కొత్తగా నిర్మించిన రిజర్వాయర్లతో శివార్లలో నీటి ఇక్కట్లు తీరిపోయాయని మంత్రి కేటీఆర్ అన్నారు. శుక్రవారం ఆయన పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఎల్‌బీనగర్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రూ.325కోట్లతో జలమండలి 10వ డివిజన్ పరిధిలో పూర్తి చేసిన ఏడు రిజర్వాయర్లను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మహేందర్‌రెడ్డితో కలిసి ఆయన శుక్రవారం ప్రారంభించారు. నల్గొండ చౌరస్తాలోని వికలాంగుల సహకార సంస్థ ఆవరణలో రూ. కోటి 77 లక్షల వ్యయంతో దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా నిర్మించిన జాతీయ సెన్సర్ పార్క్‌ను ప్రారంభించారు. దీంతోపాటు మూసారాంబాగ్ డివిజన్ పరిధిలోని సిరిపురం కాలనీలో కోటి 20 లక్షల వ్యయంతో నిర్మించిన ఇండోర్ స్టేడియంను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాలలో మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ తెలంగాణలో ప్రతి ఇంటికి తాగునీరిస్తామని, ఇవ్వకపోతే ఓట్లడగబోమని చెప్పిన ఏకైక ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ అని అన్నారు. తాగునీటి సమస్య పూర్తిగా పరిష్కారమైందని, దాని తరహాలోనే సుమారు 3వేల కోట్లతో డ్రైనేజీ వ్యవస్థను కూడా ప్రక్షాళన చేస్తామని తెలిపారు. అమరుడు శ్రీకాంతాచారి ఉద్యమం చేసిన గడ్డ ఎల్బీనగర్ అన్నారు. నియోజకవర్గంలో స్కైవేలు, ఫ్లైఓవర్లు నిర్మిస్తున్నామన్నారు.మరో రూ.7వందల కోట్లతో ఔటర్ రింగ్‌రోడ్ లోపల ఉన్న 174గ్రామాలకు తాగునీరు అందించేందుకు ప్రణాళికలను రూపొందించినట్లు తెలిపారు. లూయీ బ్రెయిలీ 209 జయంతి సందర్భంగా వికలాంగులు, ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారుల కోసం భారతదేశంలోనే ప్రత్యేకమైన పార్క్‌ను మొదటగా హైదరాబాద్ నగరంలో ఏర్పాటు చేసుకోవటం గర్వకారణంగా భావిస్తున్నానన్నారు. సెన్సర్ పార్క్ ఏర్పాటుకు కృషి చేసిన ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ, ఎమ్మెల్యే బలాల, జీహెచ్‌ఎంసీ కమిషనర్ డాక్టర్ జనార్దన్ రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆయేషా ఎడ్యుకేషనల్ సొసైటీ సభ్యులను అభినందిస్తున్నానని, వారి సహకారంలేకుండా సెన్సర్ పార్క్ ఏర్పాటు సాధ్యమయ్యేది కాదని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో దివ్యాంగులకు మూడు శాతం కేటాయిస్తామని, గ్రౌండ్ ఫ్లోర్‌లోనే వారికి ఇస్తామని, దీంతోపాటు వారు ఉండే ప్రాంతాల్లో ప్రత్యేక సదుపాయాలను కల్పిస్తామని హామీ ఇచ్చారు. దివ్యాంగుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని లిఫ్ట్, ర్యాంపు సౌకర్యం కల్పించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, ఆయన శాఖ అధికారులకు అదేశాలు జారీచేయాలని జీహెచ్‌ఎంసీ డాక్టర్ జనార్దన్‌రెడ్డికి సూచించారు. మానవత్వంతో దివ్యాంగుల సమస్యలను పరిష్కరించటానికి వింధ్య ఇన్ఫో కంపెనీ ప్రతినిధులతో బెంగుళూర్‌లో చర్చించామని, పది ఎకరాల స్థలంలో ఐటీ పార్క్ ఏర్పాటుచేయబోతున్నామని, దేశంలోనే మొట్ట మొదటి పార్క్‌గా ఇది నిలవనుందన్నారు. ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలీ మాట్లాడుతూ మలక్‌పేటలో వికలాంగుల కోసం ప్రత్యేక పార్క్‌ను ఏర్పాటు చేసుకోవటం సంతోషకరమన్నారు. హోంశాఖమంత్రి నాయిని నర్సింహారెడ్డి మాట్లాడుతూ వికలాంగుల సమస్యలను పరిష్కరించటానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఎంపీ మల్లారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ చూసినా అభివృద్ధి పరుగులు పెడుతున్నదన్నారు. దేశంలో నెంబర్ వన్ రాష్ట్రం తెలంగాణ అని, నెంబర్ సీఎం కేసీఆర్ అన్నారు. నగర మేయర్ బొంతు రామోహ్మన్ మాట్లాడుతూ గ్రేటర్ పరిధిలో వికలాంగుల కోసం వెయ్యి స్వయం సహాయక బృందాలను ఏర్పాటు చేశామని, 13 వేల సభ్యులు అందులో ఉన్నారని, వారికి బ్యాంకుల ద్వారా రుణాలను అందిస్తున్నామని తెలిపారు. హైదరాబాద్ పార్లమెంట్ సభ్యులు అసదుద్దీన్ ఓవైసీ మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని కితాబునిచ్చారు. మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బిన్ బలాల మాట్లాడుతూ నియోజకవర్గంలో అత్యధికంగా దివ్యాంగులు ఉన్నారని, వీరికోసం ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టాలని కోరారు. వికలాంగుల ఆర్థికాభివృద్ధి సంస్థ చైర్మన్ వాసుదేవరెడ్డి మాట్లాడుతూ ఐదు లక్షలమందిపైగా సామాజికి భద్రతా పింఛన్లు అందుతున్నాయని పేర్కొన్నారు. దివ్యాంగుల వివాహానికి అందించే ఆర్థిక సహాయాన్ని పెంచుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై హర్షం వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ ఏ నిర్ణయం తీసుకున్నా అది చారిత్రాత్మకమేనని ఎల్బీనగర్ ఎమ్మెల్యే ఆర్.కృష్ణయ్య అన్నారు. రైతులకు 24గంటల విద్యుత్ సరఫరా కలా నిజామా అన్న సందేహం కలుగుతున్నదన్నారు. అసాధ్యమనుకున్న దానిని సుసాధ్యం చేస్తున్న ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని ప్రశంసించారు. జీహెచ్‌ఎంసీ కమిషనర్ డాక్టర్ జనార్దన్ రెడ్డి, వికలాంగుల కార్పొరేషన్ డైరెక్టర్ బి.శైలజ, నగర డిప్యూటి మేయర్ బాబా ఫసియుద్దీన్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో మహేశ్వరం ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, ఎంబీసీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, మేయర్ బొంతు రామ్మోహన్, డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్, జలమండలి ఎండీ దానకిషోర్, కార్పొరేటర్లు ముద్దగౌని లక్ష్మీప్రసన్న, రమావత్ పద్మానాయక్, జిట్టా రాజశేఖర్‌రెడ్డి, సామ రమణారెడ్డి, తిరుమల్‌రెడ్డి, జిన్నారం విఠల్‌రెడ్డి, ప్రవీణ్, శ్రీనివాసరావు, కొప్పుల విఠల్‌రెడ్డి, సాగర్‌రెడ్డి, సంగీత, మార్కెట్ కమిటీ చైర్మన్ పుటం పురుషోత్తమరావు, డైరెక్టర్లు కత్తుల రాంబాబు, టంగుటూరి నాగరాజు, మొద్దు లచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

47మిలియన్ లీటర్ల అదనపు నీరు..

ఎల్బీనగర్‌లో అర్బన్ భగీరథ కింద రూ.325కోట్లతో చేపట్టిన పనులు ప్రజలకు జల ఫలాలు అందజేస్తున్నాయి. జీహెచ్‌ఎంసీ పరిధిలో మొత్తం రూ.1900 కోట్లతో చేపట్టిన పనులు సీఎం కేసీఆర్ కలను నెరవేరుస్తున్నాయి. శుక్రవారం మంత్రి కేటీఆర్ ఏడు రిజర్వాయర్లను ప్రారంభించారు. అందులో జలమండలి 10వ డివిజన్ ప్రాంగణలో 26 మిలియన్ లీటర్ల సామర్థ్యం ఉన్న మూడు రిజర్వాయర్లు ఉన్నాయి. వాటితోపాటు ఎన్జీవోస్ కాలనీ గ్రీన్ టాంక్ సమీపంలోని 3.5మిలియన్ లీటర్ల సామర్థ్యం ఉన్న 2 రిజర్వాయర్లు, రెడ్ వాటర్ ట్యాంకు ప్రాంగణంలో 2 ఎంఎల్ సామర్థ్యం ఉన్న 1ట్యాంకు, వైట్ ట్యాంక్ వద్ద 3ఎంఎల్ సామర్థ్యం ఉన్న రెండు ట్యాంకులు, హుడా కాలనీలో 2ఎంఎల్ సామర్థ్యం ఉన్న 1రిజర్వాయర్, ఆటోనగర్‌లో 6ఎంఎల్ సామర్థ్యం ఉన్న 1, వాసవీ నగర్‌లో 5ఎంఎల్ సామర్థ్యం ఉన్న రెండు రిజర్వాయర్‌లను ప్రారంభించారు. సుమారు 300ల కిలోమీటర్ల మేర పైప్‌లైన్‌లు ఏర్పాటు చేయడంతోపాటు లక్షవరకు కొత్త కనెక్షన్లు ఇవ్వనున్నట్లు జలమండలి అధికారులు పేర్కొంటున్నారు.



ఇండోర్ స్టేడియం ప్రారంభించి ఆడుతున్న డిప్యూటీ సీఎం మహమూద్ అలీ, మంత్రులు నాయిని నర్సింహారెడ్డి, కేటీఆర్



సాహెబ్‌నగర్‌లో..

దివ్యాంగులకు..
ప్రత్యేక సెన్సర్ పార్క్

ఐదు బ్లాక్‌లతో ప్రత్యేకంగా నిర్మాణం

అన్నిరకాల వైకల్యాలకు చికిత్సలు

మలక్‌పేట: నల్గొండ చౌరస్తాలోని వికలాంగుల సహకార సంస్థ ఆవరణలో 1.77కోట్ల వ్యయంతో వికలాంగులకోసం దేశంలోనే మొట్టమొదటిసారిగా నిర్మించిన వికలాంగుల సెన్సర్ పార్కు(జాతీయ ఉద్యానవనం) వికలాంగులకు విజ్ఞాన, వినోద కేంద్రంగానే కాకుండా ఆరోగ్యకేంద్రంగా కూడా ఉపయోగపడనుంది. వికలాంగులకు అన్నివిధాల సౌకర్యవంతంగా ఉండేలా నిర్మించిన ఈ పార్కులో దివ్యాంగులకు కావాల్సిన అన్ని సదుపాయాలను సమకూర్చారు. పార్కు మధ్యలో వినోద కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు ప్రత్యేక ఆడిటోరియాన్ని ఏర్పాటుచేశారు. ప్రత్యేక వాక్ వేలు, వికలాంగులంతా ఒకేచోట కూర్చొని వారి అనుభవాలను పంచుకునేందుకు, వినోదాత్మక కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు వీలుగా ప్రత్యేక ఆడిటోరియాన్ని ఏర్పాటుచేశారు. ఈ పార్కులోకి అడుగిడగానే కుడివైపున అంధుల ఆరాధ్య దైవమైన లూయీస్ బ్రెయిల్ విగ్రహాన్ని ఏర్పాటుచేశారు. ఐదు బ్లాక్‌లు, ప్రత్యేక థెరపీ సెంటర్లతో నిర్మించిన ఈ పార్కులో అంగవైకల్యం కలవారితోపాటు బధిరులు, అంధుల చికిత్సకు కావాల్సిన అన్నిరకాల థెరపీలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. తద్వారా దివ్యాంగులు వారి ఆరోగ్యసమస్యలను త్వరగా పరిష్కరించుకోవచ్చు. ఈ సెన్సర్‌పార్కును దేశంలోనే మొదటిది కావడం గమనార్హం. 31 జిల్లాల నుంచి వచ్చే దివ్యాంగులకు కావాల్సిన కౌన్సెలింగ్ నిర్వహించి, వారి వయస్సు, అంగవైకల్యాన్ని బట్టి శిక్షణను ఇస్తారు. ఇది దివ్యాంగులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.


నల్గొండ క్రాస్‌రోడ్‌లో దివ్యాంగుల పార్కులోని పరికరాలను పరిశీలిస్తున్న మంత్రులు నాయిని, కేటీఆర్ తదితరులు

వైకల్యస్థాయిని గుర్తించి చికిత్స..

బహుళ వైకల్యం, నరాల బలహీనత కలవారికి శారీరక వ్యాయామ థెరపీలు నిర్వహించి సరిదిద్దుతారు. శారీరక, మానసిక వికలాంగులు, అంధులు, వినికిడి లోపం, మూగ బధిరులకు వైకల్య స్థాయిని గుర్తించి వాటి ఆధారంగా లోపాల సవరణకు నిపుణులైన వైద్యుల వద్దకు పంపించటం, సకలాంగుల మాదిరిగా వికలాంగులు కూడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా పార్కులో విహరించేవిధంగా పార్కును నిర్మించారు. దివ్యాంగులు వారి ప్రతిభా పాటవాలను ప్రదర్శించుకునేందుకు వేదికను ఏర్పాటుచేశారు. దివ్యాంగుల జీవితాల్లో చాలా సంతోషకరమైన రోజు.

–చెరుకు నాగభూషణం(ఫెడ్ ప్రధాన కార్యదర్శి)




సాహెబ్‌నగర్‌లో రిజర్వాయర్ల ప్రారంభోత్సవ సభలో ప్రసంగిస్తున్న మంత్రి కేటీఆర్. చిత్రంలో మంత్రి మహేందర్‌రెడ్డి, ఎంపీ మల్లారెడ్డి, నగర మేయర్ బొంతు రామ్మోహన్, ఎమ్మెల్యేలు తీగల కృష్ణారెడ్డి, ఆర్ కృష్ణయ్య, డిప్యూటీ మేయర్ ఫసియుద్దీన్, ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, జలమండలి ఎండీ దానకిషోర్ తదితరులు


మలక్‌పేటలో ఇండోర్ స్టేడియం ప్రారంభిస్తున్న మంత్రి కేటీఆర్

జూన్ కల్లా..
ఎల్బీనగర్ మెట్రో


సాహెబ్‌నగర్‌లోని రిజర్వాయర్

డబుల్ బెడ్‌రూం ఇండ్లలో దివ్యాంగులకు 3%

ప్రత్యేక ఐటీ పార్క్ ఏర్పాటు

తాగునీటి తరహాలోనే డ్రైనేజీ వ్యవస్థ ప్రక్షాళన

ఎల్బీ నగర్‌లో రిజిస్ట్రేషన్ల సమస్యను పరిష్కరిస్తాం

అర్బన్ మిషన్ భగీరథ ప్రారంభోత్సవంలో మంత్రి కేటీఆర్

సైదాబాద్/మలక్‌పేట/వనస్థలిపురం, నమస్తే తెలంగాణ: కొత్తగా నిర్మించిన రిజర్వాయర్లతో శివార్లలో నీటి ఇక్కట్లు తీరిపోయాయని మంత్రి కేటీఆర్ అన్నారు. శుక్రవారం ఆయన పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఎల్బీనగర్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రూ.325కోట్లతో జలమండలి 10వ డివిజన్ పరిధిలో పూర్తి చేసిన ఏడు రిజర్వాయర్లను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మహేందర్‌రెడ్డితో కలిసి ఆయన శుక్రవారం ప్రారంభించారు. నల్గొండ చౌరస్తాలోని వికలాంగుల సహకార సంస్థ ఆవరణలో రూ. కోటి 77 లక్షల వ్యయంతో దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా నిర్మించిన జాతీయ సెన్సర్ పార్క్‌ను ప్రారంభించారు. దీంతోపాటు మూసారాంబాగ్ డివిజన్ పరిధిలోని సిరిపురం కాలనీలో కోటి 20 లక్షల వ్యయంతో నిర్మించిన ఇండోర్ స్టేడియంను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాలలో మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ తెలంగాణలో ప్రతి ఇంటికి తాగునీరిస్తామని, ఇవ్వకపోతే ఓట్లడగబోమని చెప్పిన ఏకైక ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ అని అన్నారు. తాగునీటి సమస్య పూర్తిగా పరిష్కారమైందని, దాని తరహాలోనే సుమారు 3వేల కోట్లతో డ్రైనేజీ వ్యవస్థను కూడా ప్రక్షాళన చేస్తామని తెలిపారు. అమరుడు శ్రీకాంతాచారి ఉద్యమం చేసిన గడ్డ ఎల్బీనగర్ అన్నారు. నియోజకవర్గంలో స్కైవేలు, ఫ్లైఓవర్లు నిర్మిస్తున్నామన్నారు.మరో రూ.7వందల కోట్లతో ఔటర్ రింగ్‌రోడ్ లోపల ఉన్న 174గ్రామాలకు తాగునీరు అందించేందుకు ప్రణాళికలను రూపొందించినట్లు తెలిపారు. లూయీ బ్రెయిలీ 209 జయంతి సందర్భంగా వికలాంగులు, ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారుల కోసం భారతదేశంలోనే ప్రత్యేకమైన పార్క్‌ను మొదటగా హైదరాబాద్ నగరంలో ఏర్పాటు చేసుకోవటం గర్వకారణంగా భావిస్తున్నానన్నారు. సెన్సర్ పార్క్ ఏర్పాటుకు కృషి చేసిన ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ, ఎమ్మెల్యే బలాల, జీహెచ్‌ఎంసీ కమిషనర్ డాక్టర్ జనార్దన్ రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆయేషా ఎడ్యుకేషనల్ సొసైటీ సభ్యులను అభినందిస్తున్నానని, వారి సహకారంలేకుండా సెన్సర్ పార్క్ ఏర్పాటు సాధ్యమయ్యేది కాదని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో దివ్యాంగులకు మూడు శాతం కేటాయిస్తామని, గ్రౌండ్ ఫ్లోర్ లోనే వారికి ఇస్తామని, దీంతోపాటు వారు ఉండే ప్రాంతాల్లో ప్రత్యేక సదుపాయాలను కల్పిస్తామని హామీ ఇచ్చారు. దివ్యాంగుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని లిఫ్ట్, ర్యాంపు సౌకర్యం కల్పించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, ఆయన శాఖ అధికారులకు అదేశాలు జారీచేయాలని జీహెచ్‌ఎంసీ డాక్టర్ జనార్దన్‌రెడ్డికి సూచించారు. మానవత్వంతో దివ్యాంగుల సమస్యలను పరిష్కరించటానికి వింధ్య ఇన్ఫో కంపెనీ ప్రతినిధులతో బెంగుళూర్‌లో చర్చించామని, పది ఎకరాల స్థలంలో ఐటీ పార్క్ ఏర్పాటుచేయబోతున్నామని, దేశంలోనే మొట్ట మొదటి పార్క్‌గా ఇది నిలవనుందన్నారు. ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలీ మాట్లాడుతూ మలక్‌పేటలో వికలాంగుల కోసం ప్రత్యేక పార్క్‌ను ఏర్పాటు చేసుకోవటం సంతోషకరమన్నారు. హోంశాఖమంత్రి నాయిని నర్సింహారెడ్డి మాట్లాడుతూ వికలాంగుల సమస్యలను పరిష్కరించటానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఎంపీ మల్లారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ చూసినా అభివృద్ధి పరుగులు పెడుతున్నదన్నారు. దేశంలో నెంబర్ వన్ రాష్ట్రం తెలంగాణ అని, నెంబర్ సీఎం కేసీఆర్ అన్నారు. నగర మేయర్ బొంతు రామోహ్మన్ మాట్లాడుతూ గ్రేటర్ పరిధిలో వికలాంగుల కోసం వెయ్యి స్వయం సహాయక బృందాలను ఏర్పాటు చేశామని, 13 వేల సభ్యులు అందులో ఉన్నారని, వారికి బ్యాంకుల ద్వారా రుణాలను అందిస్తున్నామని తెలిపారు. హైదరాబాద్ పార్లమెంట్ సభ్యులు అసదుద్దీన్ ఓవైసీ మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని కితాబునిచ్చారు. మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బిన్ బలాల మాట్లాడుతూ నియోజకవర్గంలో అత్యధికంగా దివ్యాంగులు ఉన్నారని, వీరికోసం ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టాలని కోరారు. వికలాంగుల ఆర్థికాభివృద్ధి సంస్థ చైర్మన్ వాసుదేవరెడ్డి మాట్లాడుతూ ఐదు లక్షలమందిపైగా సామాజికి భద్రతా పింఛన్లు అందుతున్నాయని పేర్కొన్నారు. దివ్యాంగుల వివాహానికి అందించే ఆర్థిక సహాయాన్ని పెంచుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై హర్షం వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ ఏ నిర్ణయం తీసుకున్నా అది చారిత్రాత్మకమేనని ఎల్బీనగర్ ఎమ్మెల్యే ఆర్.కృష్ణయ్య అన్నారు. రైతులకు 24గంటల విద్యుత్ సరఫరా కలా నిజామా అన్న సందేహం కలుగుతున్నదన్నారు. అసాధ్యమనుకున్న దానిని సుసాధ్యం చేస్తున్న ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని ప్రశంసించారు. జీహెచ్‌ఎంసీ కమిషనర్ డాక్టర్ జనార్దన్ రెడ్డి, వికలాంగుల కార్పొరేషన్ డైరెక్టర్ బి.శైలజ, నగర డిప్యూటి మేయర్ బాబా ఫసియుద్దీన్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో మహేశ్వరం ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, ఎంబీసీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, మేయర్ బొంతు రామ్మోహన్, డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్, జలమండలి ఎండీ దానకిషోర్, కార్పొరేటర్లు ముద్దగౌని లక్ష్మీప్రసన్న, రమావత్ పద్మానాయక్, జిట్టా రాజశేఖర్‌రెడ్డి, సామ రమణారెడ్డి, తిరుమల్‌రెడ్డి, జిన్నారం విఠల్‌రెడ్డి, ప్రవీణ్, శ్రీనివాసరావు, కొప్పుల విఠల్‌రెడ్డి, సాగర్‌రెడ్డి, సంగీత, మార్కెట్ కమిటీ చైర్మన్ పుటం పురుషోత్తమరావు, డైరెక్టర్లు కత్తుల రాంబాబు, టంగుటూరి నాగరాజు, మొద్దు లచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

47మిలియన్ లీటర్ల అదనపు నీరు..

ఎల్బీనగర్‌లో అర్బన్ భగీరథ కింద రూ.325కోట్లతో చేపట్టిన పనులు ప్రజలకు జల ఫలాలు అందజేస్తున్నాయి. జీహెచ్‌ఎంసీ పరిధిలో మొత్తం రూ.1900 కోట్లతో చేపట్టిన పనులు సీఎం కేసీఆర్ కలను నెరవేరుస్తున్నాయి. శుక్రవారం మంత్రి కేటీఆర్ ఏడు రిజర్వాయర్లను ప్రారంభించారు. అందులో జలమండలి 10వ డివిజన్ ప్రాంగణలో 26 మిలియన్ లీటర్ల సామర్థ్యం ఉన్న మూడు రిజర్వాయర్లు ఉన్నాయి. వాటితోపాటు ఎన్జీవోస్ కాలనీ గ్రీన్ టాంక్ సమీపంలోని 3.5మిలియన్ లీటర్ల సామర్థ్యం ఉన్న 2 రిజర్వాయర్లు, రెడ్ వాటర్ ట్యాంకు ప్రాంగణంలో 2 ఎంఎల్ సామర్థ్యం ఉన్న 1ట్యాంకు, వైట్ ట్యాంక్ వద్ద 3ఎంఎల్ సామర్థ్యం ఉన్న రెండు ట్యాంకులు, హుడా కాలనీలో 2ఎంఎల్ సామర్థ్యం ఉన్న 1రిజర్వాయర్, ఆటోనగర్‌లో 6ఎంఎల్ సామర్థ్యం ఉన్న 1, వాసవీ నగర్‌లో 5ఎంఎల్ సామర్థ్యం ఉన్న రెండు రిజర్వాయర్‌లను ప్రారంభించారు. సుమారు 300ల కిలోమీటర్ల మేర పైప్‌లైన్‌లు ఏర్పాటు చేయడంతోపాటు లక్షవరకు కొత్త కనెక్షన్లు ఇవ్వనున్నట్లు జలమండలి అధికారులు పేర్కొంటున్నారు.


ఇండోర్ స్టేడియం ప్రారంభించి ఆడుతున్న డిప్యూటీ సీఎం మహమూద్ అలీ, మంత్రులు నాయిని నర్సింహారెడ్డి, కేటీఆర్


సాహెబ్‌నగర్‌లో..

ఈ నెల 14న గోదాదేవి కల్యాణం



గీతా పారాయణం చేస్తున్న భక్తులు,పూజారి



ప్రసాదాన్ని స్వీకరిస్తున్న భక్తులు

కొడంగల్, నమస్తే తెలంగాణ : ధనుర్మాస విశిష్ఠ పూజలతో కొడంగల్ శ్రీ మహాలక్ష్మీవేంకటేశ్వర స్వామి దేవాలయం భక్తుల సందర్శనతో కిటకిటలాడుతుంది. వైఖానస ఆగమశాస్త్ర పద్ధతిలో తిరుమల తరహా నిత్యపూజలు ఈ ఆలయంలో నిర్వహించడంతో చుట్టు పక్కల పట్టణాల భక్తులే కాకుండా సుదూర ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి స్వామిని దర్శించుకుని తరిస్తున్నారు. ధనుర్మాస పూజలతో స్వామివారికి ప్రతి రోజు నిత్యనూతన అలంకరణతో భక్తులు దర్శన భాగ్యాన్ని కలిగిస్తున్నారు. తెల్లవారు జామున ఉ.ప.వే శ్రీనివాసాచార్యులు తిరుప్పావై పారాయణాన్ని పఠించి స్వామిని మేల్కొలిపి విశిష్ఠపూజలు చేస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం అమ్మవార్లకు అభిశేకం వంటి ప్రత్యేక కార్యక్రమాలను చేయడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీదేవి, భూదేవీలతో పాటు శ్రీవారిని దర్శించుకుని మొక్కులను తీర్చుకున్నారు. తిరుప్పావై పారాయణం అనంతరం స్వామికి ప్రసాద కైంకర్యాన్ని నిర్వహించిన అనంతరం భక్తులతో సామూహికంగా గీతా పఠనం చేయించారు. అదే విధంగా గోదాదేవి స్వామిని ప్రసన్నం చేసుకునేందుకు ప్రతిరోజు ఒక్కో చెలికత్తెతో కలిసి స్వామికి చేసే పూజా విధానాన్ని కన్నులకు కట్టినట్టుగా వివరిస్తుండటంతో భక్తులు భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. ఈనెల 14న మకర సంక్రాంతిని పురస్కరించుకుని ఆలయంలో గోదాదేవి కల్యాణ మహోత్సవాన్ని చేస్తున్నట్లు తెలిపారు. ఏడాదిలో ఈ రోజు మాత్రమే గోదాదేవి కల్యాణాన్ని తిలకించే అవకాశం ఉంటుంది కాబట్టి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కల్యాణ మహోత్సవాన్ని తిలకించి అమ్మవారిని సేవించుకోవాలని తెలిపారు. గోదాదేవి కల్యాణ మహోత్సవంలో భక్తులు పాల్గొనే అవకాశం కూడా ఉందని, అమ్మవారి కల్యాణాన్ని చేయదలుచుకునే భక్తులు ఆలయ కార్యాలయాన్ని సంప్రదించి తగిన రుసుము చెల్లించి రసీదును పొందాలను తెలిపారు. అనంతరం పాల్గొన్న భక్తులకు స్వామివారి పొంగలిని ప్రసాదంగా అందించారు.

దళిత రైతులకు అండగా ఉంటాం

ప్రజా సంఘాల నాయకులు



విలేకరులతో మాట్లాడుతున్న ప్రజా సంఘాల నాయకులు

బొంరాస్‌పేట : మండలంలోని రేగడిమైలారం గ్రామానికి చెందిన దళిత రైతు మహేశ్వరం వెంకటప్పకు న్యాయం జరిగే వరకు దళిత ప్రజాసంఘాలు అండగా ఉంటాయని సంఘాల నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో అడ్వకేట్ భవనప్ప, ఎస్టీ, ఎస్సీ, బీసీ, మైనార్టీ హక్కుల పోరాట సమితి నాయకుడు చంద్రయ్య, టీమాస్ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు బుస్స చంద్రయ్య తదితరులు విలేకరులతో మాట్లాడారు. గ్రామంలోని సర్వే నెంబరు 410లో వెంకటప్పకు ఉన్న17.15 ఎకరాల భూమిలో కంది పంట సాగు చేశాడని, పంట కోసే దశలో అధికారులు ఆ పంటను కోసి రైతుకు అన్యాయం చేశారని వారు ఆరోపించారు. నాలుగు తరాల నుండి వెంకటప్ప ఆభూమిని అనుభవిస్తున్నాడని రికార్డులు చెబుతున్నా అధికారులు రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి రైతుకు భూమిని దక్కకుండా చేస్తున్నారని వారు ఆరోపించారు. కంది పంట సాగు చేయడానికి రైతుకు రూ.2 లక్షల వరకు పెట్టుబడి పెట్టాడని ఇప్పుడు పంట చేతికి రాకపోతే రైతు పరిస్థితి ఏమిటని వారు ప్రశ్నించారు. మండలంలో దళితుల భూములను లాక్కోవడానికి పథకం ప్రకారం ప్రయత్నాలు జరుగుతున్నాయని, వీటిని ప్రజా సంఘాలు అడ్డుకుని పోరాడుతామని చెప్పారు. వెంకటప్ప భూమిని లాక్కోవడానికి ప్రయత్నిస్తున్న వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసులు నమోదు చేయ్యాలని వారు డిమాండ్ చేశారు. సమావేశంలో కేఎస్‌పీఎస్ లక్ష్మయ్య, కరుణాకర్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

8 నుంచి మానిటరింగ్ బృందాల పర్యటన

బొంరాస్‌పేట : రాష్ట్రస్థాయి మానిటరింగ్ బృందాలు ఈ నెల 8, 9 తేదీలలో మండలంలో పర్యటిస్తాయని ఎంఈఓ రాంరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎల్ఈపీ, త్రీఆర్స్, సీసీఈ విధానం అమలు గురించి మానిటరింగ్ బృందాలు పరిశీలిస్తాయని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రాజెక్టు రిపోర్టులు, అసైన్‌మెంట్‌లను సిద్ధంగా ఉంచుకోవాలని ఆయన సూచించారు.



కొడంగల్, నమస్తే తెలంగాణ : బార్ అసోసియేషన్ కార్యాలయంలో బార్ అసోసియేషన్ సభ్యులు క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.

ముదిరాజ్ సంఘం బలోపేతానికి పాటుపడుదాం


ముదిరాజ్ సంఘం రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు ప్రకాశ్ ముదిరాజ్



ముదిరాజ్ సంఘ నాయకులను సన్మానిస్తున్న కృష్ణ

కొడంగల్, నమస్తే తెలంగాణ : ముదిరాజ్‌ల సంఖ్య అధికంగా ఉన్నా వెనుకబడి ఉన్నామని, సంఘాన్ని బలోపేతం చేసుకుంటే మనసమస్యలను పరిష్కరించుకునే అవకాశం ఉంటుందని ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బండ ప్రకాశ్ ముదిరాజ్ తెలిపారు. శుక్రవారం మహబూబ్‌నగర్ జిల్లా ఫిషరీస్ సోసైటీ అధ్యక్షులు అందె బాబన్న ముదిరాజ్, సత్యనారాయణ ముదిరాజ్‌లు నియోజకవర్గ పర్యటనలో భాగంగా హస్నాబాద్‌లో టీఆర్ఎస్ నాయకులు, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ముదిగండ్ల కృష్ణను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి కృష్ణ సన్మానం చేసి అనంతర ఆయన మాట్లాడుతూ ముదిరాజ్‌లు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, విద్యలో రాణించే విధంగా చిన్నారులను విద్యావంతులుగా తీర్చిదిద్దాలని తెలిపారు. ముదిరాజ్‌లు ఒక్కతాటిపై ఉంటే ఎటువంటి సమస్యనైనా సాధించుకునే అవకాశంతో పాటు సంఘం బలోపేతం అవుతుందన్నారు.

విద్యార్థులకు ఉపన్యాస,వ్యాసరచన పోటీలు



వ్యాసరచన పోటీలో పాల్గొన్న విద్యార్థులు

కొడంగల్, నమస్తే తెలంగాణ : స్వామి వివేకానంద 154వ జయంతి వేడుకలను పురస్కరించుకొని మండలంలోని అంగడిరైచూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వివేకానందుడి జీవిత చరిత్రపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. శుక్రవారం పా ఠశాల ఆవణలో వివేకానందుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా హిందూవాహిని రాష్ట్ర అధ్యక్షులు రాకేశ్ పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ వివేకానందుడి జీవిత చరిత్రను పరిశీలిస్తే తెలివి ఎవరి సోత్తుకాదని, విద్యకు పేదరికం అడ్డురాదనేది స్పష్టమవుతుందన్నారు. ప్రతి విద్యార్థి వివేకానందుడి జీవిత చరిత్రను తెలుసుకోవలన్నారు.అనంతరం పరీక్షలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవికుమార్, బాకారం మల్లయ్య, మహేందర్‌సింగ్, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



కొడంగల్, నమస్తే తెలంగాణ : స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో టీపీయూఎస్ నాయకులు తమ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు

ఆసరా పింఛన్లపై ఎంపీడీవో విచారణ



లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఎంపీడీఓ

బొంరాస్‌పేట : మండలంలోని దుద్యాల గ్రామంలో వేలిముద్రలు రాక లబ్ధిదారులకు ఆసరా పింఛన్లు ఇవ్వడం లేదన్న ఆరోపణలపై శుక్రవారం ఎంపీడీఓ హరినందనరావు విచారణ చేశారు. గ్రామంలోని పోస్టాఫీసు వద్దకు వెళ్లి వేలిముద్రలు రాని లబ్ధిదారులను పిలిపించి సరిచూశారు. గ్రామంలో గత నెల 75 మంది లబ్ధిదారులకు వేలి ముద్రలు రాకపోతే పంచాయతీ కార్యదర్శి పింఛన్లు పంపిణీ చేశారు. శుక్రవారం 25 మంది లబ్ధిదారుల వేలిముద్రలను వేయించి పింఛన్లు పంపిణీ చేయించారు. తపాల సిబ్బంది లబ్ధిదారుల వేలిముద్రలను తీసుకునే విషయంలో చొరవ తీసుకోవాలని సూచించారు. అనంతరం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. నాలుగు, ఐదవ కేంద్రంలో పిల్లలు లేకపోవడంపై టీచర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రాలకు పిల్లలు ఎందుకు రాలేదని ఎంపీడీఓ టీచర్లను నిలదీశారు. టీచర్ల పనితీరు భాగుంటే చిన్నారులు కేంద్రాలకు రెగ్యులర్‌గా వస్తారని అన్నారు.స్వచ్ఛ భారత్ మిషన్ పథకం కింద గ్రామంలో నిర్మిస్తున్న వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాన్ని హరినందనరావు పరిశీలించారు.ఆయన వెంట ఏపీఓ రజనీకాంత్, పంచాయతీ కార్యదర్శి ఉన్నారు.

మిషన్ భగీరథ పనులకు భూమిపూజ



ట్యాంకు నిర్మాణ పనులకు భూమిపూజ చేస్తున్న ఎంపీటీసీ

బొంరాస్‌పేట : మండలంలోని మెట్లకుంట గ్రామంలో శుక్రవా రం మిషన్ భగిరథ పథకం కిం ద నిర్మించే మంచి నీటి ట్యాంకు నిర్మాణానికి ఎంపీటీసీ నర్సింహులు నాయుడు భూమిపూజ చేశారు. ఇంటింటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించే కార్యక్రమంలో భాగంగా నీటి ట్యాంకు నిర్మాణానికి భూమిపూజ చేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో జయకృష్ణ, కాంట్రాక్టర్ రామక్రిష్ణారెడ్డి, సాయిరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

హరితహారం మొక్కల కోసం నర్సరీల పరిశీలన

బొంరాస్‌పేట : హరితహారం మొక్కలను పెంచడానికి మండలంలో పెంచిన నర్సరీలను శుక్రవారం అటవీశాఖ అధికారులు పరిశీలించారు. ఫారెస్టు విజిలెన్స్ ఆఫీసర్ విజయానందరావు, కొడంగల్ రేంజ్ అధికారి ఎండీ యూసుఫ్‌పాష బొంరాస్‌పేట, బురాన్‌పూర్ గ్రామాలలోని నర్సరీలను పరిశీలించి వాటిలో ఏపరకాల మొక్కలు పెంచారు, ఇంకా ఎన్ని మొక్కలు బతికున్నాయో తెలుసుకున్నారు. మొక్కలు ఎండిపోవడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.



బురాన్‌పూర్ నర్సరీని పరిశీలిస్తున్న విజయానందరావు

‘డిజిటల్ సేవలపై అవగాహన పెంచుకోవాలి’

పరిగి, నమస్తే తెలంగాణ : డిజిటల్ లావాదేవీలపై అవగాహన పెంపొందించుకోవాలని పరిగి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ కొప్పుల శ్యాంసుందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్.ఆంజనేయులు సూచించారు. శుక్రవారం పరిగిలోని పీఏసీఎస్ కార్యాలయం ఆవరణలో గో డిజిటల్ కార్యక్రమంలో భాగంగా జరిగిన సమావేశంలో పాల్గొన్న వారు మాట్లాడుతూ ప్రతి రైతు డిజిటల్ లావాదేవీలపై అవగాహన ఏర్పరుచుకోవాలని అన్నారు. భవిష్యతులో అన్ని బ్యాంకులలో డిజిటల్ లావాదేవీలు కొనసాగించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని తెలిపారు. రైతులకు అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. పీఏసీఎస్ ద్వారా ప్రతి లావాదేవీ డిజిటల్ పద్ధతిలో కొనసాగేందుకు కసరత్తు జరుగుతున్నదని చెప్పారు. కార్యక్రమంలో డీసీసీబీ పరిగి బ్రాంచ్ మేనేజర్ జె.వెంకటయ్య, పరిగి పీఏసీఎస్ సీఈవో అమరేందర్‌రెడ్డి, సూపర్‌వైజర్ వెంకటయ్య, గో డిజిటల్ అవగాహన కార్యక్రమ రిసోర్స్‌పర్సన్లు అక్షిత్, శిరీష, పీఏసీఎస్ డైరెక్టర్లు రాజేందర్‌రెడ్డి, పులిందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, చుక్కయ్య, బ్యాంకు సిబ్బంది పాండు, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పీఏసీఎస్ చైర్మన్ శ్యాంసుందర్‌రెడ్డి

ఉత్తమ పౌరులను తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే



చన్గోముల్‌లో క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

పూడూరు : సమాజంలో ఉత్తమ పౌరులను తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని చన్గోముల్ సర్పంచ్ అనంతమ్మ, యూటీఎఫ్ సంఘం జిల్లా అధ్యక్షుడు ఊరెళ్ల విఠల్ అన్నారు. శుక్రవారం పూడూరు మండలం చన్గోముల్ హైస్కూల్‌లో టీయూటీఎఫ్ నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులేనన్నారు. 2004 సంవత్సరం తర్వాత నియామకమైన ఉద్యోగ, ఉపాధ్యాయులకు సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించేలా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. కార్యక్రమంలో టీయూటీఎఫ్ మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కే.ఆంజనేయులు, పి.మైపాల్, జిల్లా కార్యదర్శి అనిల్, ఎం.నర్సింహులు, బశ్వరాజ్, ఎండీ నైమత్, బి.ప్రభాకర్, జయంతి, లక్ష్మీకాంత్, మల్లేశం, జలీల్, వెంకట్‌రాములు, రాంచంద్రయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలి



మాట్లాడుతున్న ఉపాధ్యాయ సంఘం నేత సత్యనారాయణరెడ్డి

దోమ : ప్రభుత్వ ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని టీయూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి టి.సత్యనారాయణరెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం దోమ మండలంలోని ఐనాపూర్, దిర్సంపల్లి, కిష్టాపూర్, మోత్కూర్, మల్లేపల్లి, ఊటుపల్లి, పాలెపల్లి, తిమ్మాయిపల్లి, పోతిరెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయులకు శాపంగా మారిన సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ప్రచార కార్యదర్శి రాజు, మండల టీయూటీఎఫ్ గౌరవ అధ్యక్షులు జాంప్ల, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎండీ రఫీ, జనార్దన్, కార్యదర్శి ఇలియాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్త సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.

రేషన్ సక్రమ పంపిణీ జరిగేలా చర్యలు

దోమ : రేషన్ లబ్ధిదారులకు సరుకుల పంపిణీలో ఎలాంటి అవకతవకలు జరగకుండా చర్యలు తీసుకుంటామని దోమ మండల గిర్దావర్ సురేష్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం దోమ మండల పరిధిలోని బొంపల్లి గ్రామంలో ఐదుగురు లబ్ధిదారులు రేషన్ సరుకులు తూకంలో తక్కువగా వస్తున్నాయని ఫిర్యాదు చేయడంతో ఆయన లబ్ధిదారులతో మాట్లాడి రేషన్ దుకాణాన్ని తనిఖీ చేశారు. ఈ మేరకు రేషన్ డీలర్ వివరణ కోరగా ప్రభుత్వం పంపిణీ చేసిన ఎలక్ట్రానిక్ కాంట ద్వారానే సరుకులు పంపిణీ చేస్తున్నామని, కొందరు కావాలనే అధికారులకు తప్పుడు ఫిర్యాదులు చేస్తున్నారని రేషన్ డీలర్ నరేందర్ తెలిపారు. లబ్ధిదారులు రేషన్ దుకాణంలో తుకాన్ని సరిగ్గా చూసుకోవాలని సురేష్ సూచించారు.

వివేకానంద విగ్రహ ప్రతిష్ఠాపనకు భూమిపూజ

కులకచర్ల : తిర్మలాపూర్ గ్రామంలో యువజన సంఘాల ఆధ్వర్యంలో వివేకానంద విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు యువజన సంఘాల సభ్యులు భూమిపూజ చేశారు. విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రతి ఒక్కరు సహకరిస్తున్నారని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో సత్యనారాయణ గౌడ్, శేఖర్, యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

మందకృష్ణ మాదిగను విడుదల చేయాలి

పూడూరు : మందకృష్ణ మాదిగను వెంటనే విడుదల చేయాలని వైఎస్‌ఆర్‌సీపీ మండల కమిటీ అధ్యక్షుడు రాజు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆయన గత కొన్ని సంవత్సరాల నుంచి ఎస్సీ వర్గీకరణ కోసం ఎన్నో ఉద్యమాలు చేశారని పేర్కొన్నారు. ఎస్సీల న్యాయమైన కోరికల కోసం మందకృష్ణ పలుమార్లు దీక్ష నిర్వహించారన్నారు.

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి టీఆర్ఎస్ సర్కార్ కృషి



నూతన పంచాయతీ భవనానికి భూమిపూజ చేస్తున్న సర్పంచ్ తదితరులు

పరిగి రూరల్ : గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి టీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని మాదారం సర్పంచ్ సి.వెంకటేష్ అన్నారు. జాతీయ ఉపాధి పథకం కింద 16 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మిస్తున్న మాదారం గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు ఆయన భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదప్రజల సంక్షేమే ధ్యేయంగా కేసీఆర్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోపాల్, నాయకులు ప్రకాశ్, తిరుమల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

24 గంటల విద్యుత్ సరఫరా దేశానికే ఆదర్శం

కులకచర్ల : రైతులకు 24గంటల నాణ్యమైన విద్యుత్ అందించి రాష్ట్ర ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలిచిందని కులకచర్ల మండల రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ పీరంపల్లి రాజు అన్నారు. శనివారం కులకచర్లలో ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్రంలో సీఎం కేసీఆర్ 24 గంటల ఉచిత విద్యుత్‌ను అమలు చేస్తున్నారని అన్నారు. రైతు ప్రయోజనాల కోసం ముఖ్యమంత్రి నిరంతరం శ్రమిస్తున్నారని అన్నారు. కులవృత్తులకు చేయూతనిచ్చేందుకు గొర్రెల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. అన్నివర్గాల ప్రజలకు ప్రభుత్వ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.



పీరంపల్లి రాజు

బాకాపూర్‌లో మైసమ్మ తల్లికి బోనాలు



పూడూరు : పూడూరు మండలం కొత్తపల్లి గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామమైన బాకాపూర్‌లో శుక్రవారం మైసమ్మతల్లికి బోనాలు తీశారు. మహిళలు నూతన వస్త్రాలు ధరించి బోనంతో ఊరేగింపుగా దేవాలయానికి వెళ్లి నైవేద్యం సమర్పించారు.

టీ-మాస్ ఆధ్వర్యంలో పరిగి మండల సదుస్సు

పరిగి రూరల్ : పరిగిలోని రైతు శిక్షణ కేంద్రంలో శుక్రవారం టీ-మాస్ పరిగి మండల సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీ-మాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ సాధుసత్యానాథన్, జిల్లా కన్వీనర్ పి.మల్లేష్‌లు హాజరై ప్రసంగించారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు నూటికి 93 శాతం ఉన్నారన్నారు. బడుగు బలహీనవర్గాలకు రాజ్యాధికారం వచ్చినప్పుడే బడుగులకు మేలు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో స్టీరింగ్ కమిటీ నాయకులు ఎం.వెంకటయ్య, గోవింద్‌నాయక్, మొగులయ్య, ఆయా సంఘాల నాయకులు వనజ, మంగమ్మ, వెంకటేష్, రవీంద్ర, రాజు, చందర్, చైన్‌సింగ్, నర్సమ్మ, సుజాత, అనుసూజ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

-పరిగి డిపో మేనేజర్ మోహన్‌రావు



దివ్యాంగుల సమావేశంలో మాట్లాడుతున్న పరిగి డిపో మేనేజర్ మోహన్‌రావు

పూడూరు : ప్రయాణికులు ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని, అర్హులు ప్రభుత్వం అందజేసే ఉచిత పాస్‌లను తీసుకోవాలని పరిగి డిపో మేనేజర్ మోహన్‌రావు అన్నారు. శుక్రవారం పూడూరు మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో దివ్యాంగులకు బస్‌పాస్‌ల కోసం అధికారులు సర్టిఫికెట్లను పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లోని దివ్యాంగులకు బస్సుల్లో ఉచిత ప్రయాణం చేసేలా బస్‌పాసులను అందజేస్తున్నట్లు తెలిపారు. ఎంపీడీవో సుధారాణి, డీపీఎం సునీల్‌రెడ్డి మాట్లాడుతూ దివ్యాంగులు జిల్లా దవాఖాన నుంచి సర్టిఫికెట్స్ పొందినవారికి ఉచిత బస్‌పాసులు అందజేస్తున్నట్లు తెలిపారు. మండల పరిధిలో 70మంది దివ్యాంగులు సర్టిఫికెట్లను పరిశీలించినట్లు తెలిపారు. వారంరోజుల్లో అర్హులైన దివ్యాంగులకు బస్‌పాస్‌లు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు గాయత్రి, మండల దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు రమేష్, ఏపీఎం కొమరయ్య, ఎస్‌ఈఆర్‌పీలు ఉన్నారు.

నేడు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

పరిగి, నమస్తే తెలంగాణ : పరిగి పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ విస్తరణ, అభివృద్ధి పనులకు శనివారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి డాక్టర్ పి.మహేందర్‌రెడ్డి శంకుస్థాపన చేయనున్నారు. 57.16లక్షలతో చేపట్టే బస్టాండ్ విస్తరణ, అభివృద్ధి పనులకు శనివారం ఉదయం 11 గంటలకు మంత్రి శంకుస్థాపన చేస్తారు. అనంతరం మార్కెట్‌యార్డులో కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తారు. మండల పరిధిలోని మిట్టకోడూర్ పెద్దచెరువులో 32లక్షలతో మిషన్ కాకతీయ పనులను మంత్రి ప్రారంభిస్తారు. కార్యక్రమాలలో ఎమ్మెల్సీ పి.నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి పాల్గొంటారు.

శనగ పంట సంరక్షణపై రైతులకు శిక్షణ

పరిగి రూరల్ : మండలంలోని తొండపల్లి, యాబాజిగూడ గ్రామాల్లో ధ్రువీకరణ విత్తనోత్పత్తి పథకం కింద శనగ పంటపై జయశంకర్ తెలంగాణ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శనగ పచ్చ పురుగు నివారణకు మోనోక్రోటోఫాస్ మందు పిచికారీ చేయడంతో పాటుగా మిగతా తెగులు సోకకుండా శనగ పంటలో ప్రస్తుత దశలో పాటించాల్సిన యాజమాన్య పద్ధతులను గురించి రైతులకు శాస్త్రవేత్త ఎం.శివశంకర్ వివరించారు. కార్యక్రమంలో రైతు శిక్షణ కేంద్ర వ్యవసాయ అధికారులు ఆర్.రవినాథ్, లావణ్య, మండల వ్యవసాయ అధికారి గంగాధర్ పాల్గొన్నారు.

పీరంపల్లి గ్రామాభివృద్ధికి కృషి

కులకచర్ల : పీరంపల్లి గ్రామాభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తున్నట్లు సర్పంచ్ మల్లమ్మ, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ పీరంపల్లి రాజు తెలిపారు. శుక్రవారం కులకచర్ల మండల పరిధిలోని పీరంపల్లి గ్రామ పంచాయతీలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పీరంపల్లి సర్పంచ్ మల్లమ్మ మాట్లాడుతూ గ్రామంలో మురుగునీటి కాల్వల నిర్మాణానికి కృషి చేస్తామన్నారు. వీధిదీపాల ఏర్పాటుతో పాటు, తాగునీటి సమస్యను పరిష్కరించామన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మాణిక్యం, యాదవ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నక్క నర్సింహులు, గ్రామస్తులు వెంకటయ్య, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గ్రామ సర్పంచ్ మల్లమ్మ

డబుల్‌లైన్ రోడ్డు పనులు వెంటనే పూర్తి చేయాలి

కాంట్రాక్టర్ నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం

దౌల్తాబాద్ : రావల్‌పల్లి–దౌల్తాబాద్ రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు. మూడేండ్లుగా కొనసాగుతున్న ఈ డబుల్ రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేయడంలో గుత్తేదారులు ఆలస్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు కేవలం రావల్‌పల్లి నుంచి దౌల్తాబాద్, గోకఫస్లవాద్, పోల్కంపల్లి గేటు సమీపం వరకు మాత్రమే రోడ్డు పనులు పూర్తి చేశారు. పోల్కంపల్లి గేటు నుంచి దేవర్‌ఫస్లవాద్, దమ్‌గన్‌పూర్, నాగిరెడ్డిపల్లి, మద్దూర్ వరకు డబుల్ లైన్ రోడ్డు పనులు కేవలం కల్వర్టు పనులు పూర్తి చేసి నెలలు గడుస్తున్నా పనులు పూర్తి చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. సింగిల్ రోడ్డు వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడంతో పాటు ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రావల్‌పల్లి–మద్దూర్ డబుల్ రోడ్డు పనులు వెంటనే పూర్తిచేసి ప్రజల ఇబ్బందులు తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు. లేదంటే ఆందోళన చేపడతామన్నారు.

సరుకులు సక్రమంగా పంపిణీ చేయాలి

–జేసీ సంధ్యారాణి

వికారాబాద్, కలెక్టరేట్ : జిల్లాలో ప్రజలకు పంపిణీ చేసే రేషన్ సరుకులను లబ్ధిదారులకు సక్రమంగా పంపిణీ చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సంధ్యారాణి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో పూడూరు, పరిగి, ధారూరు, మోమిన్‌పేట, బంట్వారం మండలాల రేషన్ డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సూచించిన సమయానుకూలంగా లబ్ధిదారులకు ఇబ్బందులు కలుగకుండా రేషన్ దుకాణాలను తెరిచి ఉంచాలని సూచించారు. ప్రతి నెల 16వ తేదీ నుంచి 18వ తేదీలోపల ఆర్వో డీడీలు కట్టాలని ఆదేశించారు. కట్టిన వారికి తేదీ 18 నుంచి 30 తేదీలలో గోదాముల నుంచి రేషన్ సరుకులను రేషన్‌షాపులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. ఇట్టి సరుకులను లబ్ధిదారులకు ప్రతి నెల 1 నుంచి 15వ తేదీ వరకు సరుకుల పంపిణీ కార్యక్రమం సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా డీలర్లు తమకు ఎదురవుతున్న సమస్యలను జేసీ దృష్టికి తీసుకొచ్చారు. ఆమె స్పందించి త్వరలో సమస్యలను పరిష్కరిస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి పద్మజ, సివిల్ సప్లై మేనేజర్ ప్రవీణ్‌కుమార్, ఏఎస్‌వో నర్సింగ్‌రావు, డీలర్లు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాపై రైతుల హర్షం

దౌల్తాబాద్ : జనవరి 1 నుంచి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి నిరంతరం విద్యుత్ సరఫరా చేయడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఏ ప్రభుత్వం ఇవ్వలేని కరెంటును తెరాస ప్రభుత్వ హయాంలో రైతులకు 24 గంటల విద్యుత్ సరఫరా చేయటం మామూలు విషయం కాదని, మండలానికి చెందిన రైతులు రాములు, వెంకటప్ప, ఆశప్ప, బీమప్ప, వెంకట్‌రెడ్డి, రాజు శుక్రవారం తెలిపారు.

సంక్షేమ పథకాలను అర్హులకు అందజేస్తాం

నాకున్న అనుభవంతో జిల్లాను మరింత అభివృద్ధి చేస్తా

హరిత హారం, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ పథకాలు సమర్థవంతంగా పూర్తి చేసేందుకు కృషి

ఫుడ్ ఇండస్ట్రీస్ నెలకొల్పేందుకు చర్యలు

కలెక్టర్‌గా సయ్యద్ ఉమర్‌జలీల్... బాధ్యతల స్వీకరణ

పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికిన అధికారులు, సిబ్బంది



జిల్లా కలెక్టర్ సయ్యద్ ఉమర్‌జలీల్‌కు పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలుకుతున్న జేసీ సంధ్యారాణి, జిల్లా అధికారులు

వికారాబాద్, కలెక్టరేట్ : ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న సంక్షేమ పథకాలు పకడ్బందీగా జిల్లాలో సరైన సమయంలో పూర్తి అయ్యేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ సయ్యద్ ఉమర్‌జలీల్ అన్నారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్‌గా నూతనంగా బాధ్యతలను చేపట్టారు. బాధ్యతలను చేపట్టేందుకు కుటుంబ సభ్యులతో కలెక్టరేట్‌కు వచ్చిన ఉమర్‌జలీల్‌కు జిల్లా ఇన్‌చార్జీ జేసీ సంధ్యారాణి , జిల్లా అధికారులంతా పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాక్షలు తెలిపి స్వాగతించారు. బాధ్యతలు తీసుకున్న కలెక్టర్‌కు జిల్లా అధికారులు పరిచయాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఉమర్ జలీల్ జిల్లా ఇన్‌చార్జి జేసీతో జిల్లా స్వరూపం, జనాభా, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఎక్కడ నిర్వహిస్తారో, బీసీ,ఎస్సీ సంక్షేమ శాఖల్లో అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులంతా స్థానికంగా ఉండి విధులు నిర్వహిస్తున్నారా అని తదితర విషయాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఉమర్‌జలీల్ మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా కలెక్టర్‌గా మొదటి సారిగా కలెక్టర్ బాధ్యతలను చేపట్టడం జరుగుతుందని చెప్పారు. గతంలో మున్సిపల్ శాఖలో, మైనార్టీ సంక్షేమ శాఖల్లో, రెవెన్యూలో పని చేయడం జరిగిందని ఈ సుధీర్ఘ అనుభవాన్నంతా ఉపయోగించుకొని వెనుకబడిన జిల్లాను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తామని తెలియజేశారు. తనకు కూడా జర్నలిజంలో అనుభవం ఉందని తెలియపర్చారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, హరిత హారం, రోడ్ల మరమ్మతులు తదితర ముఖ్యమైనటువంటి పథకాలు సవ్యంగా సాగి జిల్లా అభివృద్ధి పథంలో పయనించేందుకు అధిక ప్రాధాన్యతను ఇవ్వడం జరుగుతుందన్నారు. మిషన్ భగీరథ పనులు గడువులోగా పూర్తి చేసి ప్రజలకు మంచినీరు అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న హరిత హారం కార్యక్రమాన్ని అధిక ప్రాధాన్యతనిస్తూ జిల్లాలో ఫారెస్టును అభివృద్ధి చేస్తూ పచ్చదనంతో తీర్చి దిద్దుతామమన్నారు. జిల్లాలో ప్రజలు అధికంగా వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తుంటారు. అందు కోసం ఫుడ్ ఇండస్ట్రీస్ నెలకొల్పేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. వికారాబాద్ జిల్లా వెనుకబడిన జిల్లా అయినందున పరిశ్రమలను ఏర్పాటు చేసి, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు చేపడుతామన్నారు. పథకాలను ప్రజలకు చేర్చి వారి అభివృద్ధికి అధిక ప్రాధాన్యతనివ్వడం జరుగుతుందని తెలిపారు. ఎస్సీ, బీసీ,మైనార్టీ సంక్షేమ శాఖల ద్వారా నిరుపేద ప్రజలకు అన్ని పథకాలు వర్తించేలా అమలు చేస్తూ వారి అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. జిల్లా యొక్క స్థితి గతులపై అధ్యాయనం చేసి నెలరోజుల తరువాత అభివృద్ధికి ఎలాంటి చర్యలు తీసుకోవాలనే కార్యాచరణపై పూర్తి వివరాలు తెలియజేస్తానని తెలియపర్చారు.

ఈ కార్యక్రమంలో డీఆర్‌డీవో జాన్సన్, బీసీ సంక్షేమ శాఖ అధికారి పుష్పలత, సివిల్‌సప్లై అధికారి పద్మజ, మైనార్టీ వెల్ఫేర్ అధికారిణి హరిణి, జిల్లా పౌరసంబంధాల అధికారి నర్సింహులు, పాలనాధికారి శ్రీనివాస్, ఆర్డీవోలు విశ్వనాథం, వేణు మాధవరావు, వివిధ శాఖల అధికారులు కలిశారు.

అనుభవజ్ఞుడైన కలెక్టర్‌తో జిల్లా అభివృద్ధి

కలెక్టర్ ఉమర్ జలీల్‌కు పూలదండ వేసి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



కలెక్టర్‌కు పూలమాల వేసి శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే సంజీవరావు



కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే, టీఆర్ఎస్ నాయకులు

వికారాబాద్, కలెక్టరేట్ : అనుభవజ్ఞుడైన కలెక్టర్ జిల్లాకు రావడం ఎంతో సంతోషంగా ఉందని వికారాబాద్ ఎమ్మెల్యే సంజీవరావు అన్నారు. శుక్రవారం నూతన బాధ్యతలు చేపట్టిన కలెక్టర్ సయ్యద్ ఉమర్ జలీల్‌కు కలెక్టరేట్‌లో ఎమ్మెల్యే సంజీవరావు పులమాల వేసి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరావు మాట్లాడుతూ జిల్లాకు అనుభవజ్ఞుడైన కలెక్టర్ రావడంతో ఈ ప్రాంత అభివృద్ధి సాధ్యపడుతుందని అభిప్రాయం వ్యక్తపరిచారు. ముఖ్యంగా వికారాబాద్ జిల్లా వెనుకబడినటువంటి ప్రాంతం, ఈ ప్రాంతం అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల ఫలాలు సరైన విధంగా అందించినప్పుడే ప్రజలు అభివృద్ధిలోకి వస్తారన్నారు. ప్రభుత్వం బృహత్తర ప్రణాళికతో చేపడుతున్న సంక్షేమ పథకాలు మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, కుల సంఘాలకు అందజేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు సరైన విధంగా అందించినప్పుడు అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. అనుభవనుజ్ఞులైన కలెక్టర్ రావడంతో ఈ ఫలాలన్ని ప్రజలకు సరైన విధంగా అందుతాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రాంచంద్రారెడ్డి, టీఆర్ఎస్ నాయకులు భూమోళ్ల కృష్ణయ్య, వేణుగోపాల్‌రెడ్డి, హన్మంత్ తదితరులు ఉన్నారు.

ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకొని పనిచేయాలి

అధికారులను ఆదేశించిన కలెక్టర్ సయ్యద్ ఉమర్‌జలీల్



వివిధ శాఖల అధికారులతో వివరాలు అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్

వికారాబాద్, కలెక్టరేట్ : ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు లబ్దిదారులకు సరైన విధంగా అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సయ్యద్ ఉమర్ జలీల్ సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా అధికారులతో వివిధ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలపై కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న పథకాల విషయంలో ఎలాంటి జాప్యం చేయకుండా అధికారులు ప్రత్యేక కార్యచరణ ప్రణాళికను రూపొందించుకొని పని చేయాలని సూచించారు. జిల్లాలోని వివిధ వసతి గృహాలలో వివిధ మౌలిక సదుపాయాల కల్పనకు అంచనాలు రూపొందించాలని సూచించారు. ముఖ్యంగా బాలికల సంక్షేమ వసతి గృహాలలో వివిధ సదుపాయాలతో పాటు మరుగుదొడ్ల నిర్మాణాలకు కావాల్సిన నిధులకై అంచనాలు రూపొందించి సమర్పించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు ప్రత్యేక తరగతులను నిర్వహించి 100 శాతం ఉత్తీర్ణతను సాధించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు ఉత్తీర్ణత శాతమే కాకుండా నాణ్యమైన విద్యనందించేందుకు ప్రత్యేక చర్యలు అవలంబించాలని సూచించారు. జిల్లాలో నిరుపేద ఎస్సీలకు పంపిణీ చేసే భూమిని కొనుగోలు చేసేందుకు వీలుగా రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో వివిధ ఇంజినీరింగ్ శాఖల ద్వారా చేపడుతున్న పనులు త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వాసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచేందుకు వీలుగా ప్రభుత్వం కేసీఆర్ కిట్‌ను అందజేస్తుందని, ఇట్టి విషయంలో ప్రభుత్వాసుపత్రిలో ప్రసవాల సంఖ్యను పెంచేందుకు కృషి చేయాలని డీఎంహెచ్‌వోను ఆదేశించారు. ప్రభుత్వ దవాఖానలో మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. నిరుపేదలైన రోగులు ఆసుపత్రికి వస్తే నిర్లక్ష్యం చేయకుండా సరైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. పంటల బీమా చేసుకున్న రైతులకు తప్పనిసరిగా రశీదును ఇచ్చి వారికి నష్ట పరిహారం అందేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా వివిధ శాఖలకు సంబంధించిన వివరాలను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా తమ శాఖల ద్వారా చేపట్టే పనుల ప్రగతి వివరాలను త్వరలో అందజేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ అన్నపూర్ణ జిల్లాలో అమలవుతున్న భరోస కేంద్రాలు, లా అండ్ ఆర్డర్ తదితర అంశాలను కలెక్టర్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి జాయింట్ కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీవోలు విశ్వనాథం, వేణుమాధవరావు, డీఆర్‌డీవో జాన్సన్, మహిళా శిశుసంక్షేమ శాఖ అధికారి జోత్స్న, జిల్లా వ్యవసాయాధికారి గోపాల్, ఆర్టికల్చర్ అధికారి సంజయ్‌కుమార్, ప్రణాళిక అధికారి దశరథ్, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారిణి హరిణి, జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి పుష్పలత, పరిశ్రమల శాఖ అధికారి సమ్మయ్య, పంచాయతీ రాజ్ ఈఈ మనోహర్‌రావు, జిల్లా యువజన క్రీడల అధికారి హన్మంతరావు, జిల్లా పంచాయతీ అధికారి మాజిద్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ సయ్యద్ ఉమర్ జలీల్ ప్రొఫైల్



పుష్పగుచ్ఛం ఇచ్చి పరిచయం చేసుకుంటున్న జిల్లా పౌర సంబంధాల అధికారి నర్సింహులు

వికారాబాద్, కలెక్టరేట్ : వికారాబాద్ జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన సయ్యద్ ఉమర్ జలీల్ వివరాలు :

ఐడెంటిటి నెం: 01టీజీ040111, 1998 ఐఏఎస్ బ్యాచ్, పుట్టిన తేదీ 24-09-1962, మాతృభాష తెలుగు, నిర్వహించిన హోదాలు 2003 జనవరి 11 నుండి 14-6-2004 వరకు జాయింట్ కలెక్టర్ మెదక్ ఐఏఎస్ క్యాడర్‌లో డిస్టిక్ అడ్మిన్ ల్యాండ్ రెవెన్యూ మెనేజ్‌మెంట్‌లో పని చేశారు. 21-06-2004 నుండి 23-07-2007 వరకు జాయింట్ కలెక్టర్ వరంగల్ ఐఏఎస్ క్యాడర్‌లో డిస్టిక్ అడ్మిన్ ల్యాండ్ రెవెన్యూ మేనేజ్ మెంట్లో పని చేశారు. 23-07-2007 నుండి స్పెషల్ ఆఫీసర్ కాంపిటెంట్ అథారిటీ డిప్యూటీ సెక్రటరీగా అర్బన్ ల్యాండ్ సీలింగ్‌లో 03-03-2008వరకు పని చేశారు. 04-03-2008 నుండి జాయింట్ కలెక్టర్ డిప్యూటీ సెక్రటరీగా నల్గొండ ఐఏఎస్ క్యాడర్ డిస్టిక్ అడ్మిన్ ల్యాండ్ రెవెన్యూ మేనేజ్‌మెంట్‌లో 23-10-2008 వరకు పని చేశారు. 24-10-2008 నుండి డిప్యూటీ సెక్రటరీగా ఎస్సీ,ఎస్టీ కమిషనర్‌గా 18-10-2010 వరకు పని చేశారు. 18-03-2010 నుండి వెనుకబడిన తరగతుల డైరెక్టర్‌గా 09-01-2013 వరకు పని చేశారు. 11-01-2013 నుండి చీఫ్ సెక్రటరీ, చీఫ్ కమిషనర్ డైరెక్టర్‌గా ల్యాండ్ అడ్మిన్, డిపార్ట్‌మెంట్ చీఫ్ కమిషనర్‌గా ల్యాండ్ అడ్మినిస్టేషన్ సీసీఎల్‌ఏలో 30-11-2013 వరకు పని చేశారు. 30-11-2013 నుండి స్పెషల్ డైరెక్టర్ మైనార్టీ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌లో పని చేశారు. 12-12-2013 నుండి చీఫ్ కమిషనర్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ సీసీఏలో పని చేశారు. 2014నుండి మైనార్టీ వెల్ఫేర్ డైరెక్టర్‌గా పనిచేస్తూ ప్రభుత్వం కలెక్టర్ సాధారణ బదిలీలలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం వికారాబాద్ జిల్లాకు కలెక్టర్‌గా నియమించడం జరిగింది. దీంతో శుక్రవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలను స్వీకరించారు.

MASS.. CLASS.. ALL CENTRES BLOCKBUSTER HIT... విజయవంతమైన 3వ వారం



సుదర్శన్ 35 MM A/C - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 11.00, 2.15, 5.45, 9.15

Enjoy 4k Digital projection & Dolby atmos sound System

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.00, 2.00, 6.00, 9.00 | ఈశ్వర్ - అత్తాపూర్ 11.00, 2.00, 6.00, 9.00

సంగీత - ఆర్.సి.పురం 11.00, 2.00, 6.00, 9.00 | శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00, 3.00, 7.00, 10.00 | విశ్వనాథ్- కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45

PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్ 10.15, 1.00, 3.45, 6.30, 8.35, 11.00

INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 4.25, 7.15, 10.30 PM

INOX ఐనాక్స్ MP MALL - కాచిగూడ 1.,15, 4.15, 7.20 PM

PVR పివిఆర్ - బంజారాహిల్స్ 10.15, 7.45, 11.00PM

PVR పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్ 10.45, 11.50, 7.35, 10.40PM

PVR పివిఆర్ -పంజాగుట్ట 10.35, 4.25, 7.45, 10.50PM

PVR పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి 10.05, 1.10, 4.50, 7.55, 11.00 PM

BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్ 1.30, 7.45, 10.45 PM

BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్ 10.00, 4.15, 10.30 PM

Cine Planet సినీప్లానెట్ - కొంపల్లి 1.25, 7.25, 10.10PM

TIVOLI టివోళి - సికింద్రాబాద్ 4.00PM, 7.30 PM

MULTIPLEX విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్ 1.50, 7.30, 10.20 PM

ASIAN జిపిఆర్-కూకట్‌పల్లి 10.30, 4.40, 7.20, 10.30PM

Cinépolis సినీపోలిస్-కూకట్‌పల్లి 10.15, 1.15, 7.10, 10.10 PM

Cinépolis సినీపోలిస్-మల్కాజ్‌గిరి 10.15, 1.15, 7.15, 10.15PM

ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 6.15PM

Cinépolis మంత్రామాల్ -అత్తాపూర్ 10.00, 1.00, 9.30 PM

ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.40, 1.40, 7.20, 10.30 PM

MIRAJ మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.,15, 8.00, 10.45

ASIAN రాధిక- కాప్రా 10.30, 1.40, 7.20, 10.30 PM

ASIAN M CUBE - అత్తాపూర్ 10.40, 4.50, 7.20 PM

T² తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్ 11.00, 2.00, 6.00, 9.00

ASIAN షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్ 11.15PM, 6.15 PM

ASIAN శ్రీదేవి మాల్ - హన్మకొండ 1.25, 7.05, 10.15PM

GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్ 1.20, 4.20, 7.15, 10.10

ఎస్2 సినిమాస్ - వరంగల్

ప్రతిమా - కరీంనగర్

దేవి - జనగాం

రామకృష్ణ - షాద్‌నగర్

నటరాజ్ - నల్గొండ

మంజు - సికింద్రాబాద్ 11.00, 2.00, 6.00, 9.00

భ్రమరాంభ - కూకట్‌పల్లి 11.30, 2.30, 6.30, 9.30

మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15, 6.15, 9.15

శ్రీరాములు - మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30

శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.15, 2.15, 6.15, 9.15

SVR'S శివశక్తి - కాప్రా 11.00, 2.00, 6.00, 9.00

భుజంగ - జీడిమెట్ల 11.00, 2.00, 6.00, 9.00

గోకుల్ - ఎర్రగడ్డ 11.15, 2.15, 6.15, 9.15

శ్రీలత - ఆర్.సి.పురం 11.15, 2.15, 6.15, 9.15

శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15, 2.15, 6.15, 9.15

లక్ష్మి కళామందిర్ -అల్వాల్ 11.30, 2.30, 6.30, 9.30

సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00, 2.00, 6.00, 9.00

శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00, 2.00, 6.00, 9.00

శ్రీ ప్రేమ- తుక్కుగూడ 11.00, 2.00, 6.00, 9.00

సుష్మ - వనస్థలిపురం 11.15, 2.15, 6.15, 9.15

గెలాక్సీ - టోలిచౌకి 11.00, 2.00, 6.00, 9.00

సాయిరంగ - మియాపూర్ 11.00, 2.00, 6.00, 9.00

వైజయంతి - నాచారం 11.00, 2.00, 6.00, 9.00

కృష్ణ సినిమా - నాగారం 11.00, 2.00, 6.00, 9.00

శ్రీదేవి- చిలకలగూడ 11.30, 2.30, 6.30, 9.30

ASIAN స్వప్న 70 - కాటేదాన్ 11.15, 9.00PM

SV సినీపార్క్- పటాన్‌చెరు 11.00, 2.00, 6.00, 9.00

వెంకటేశ్వర - మేడ్చల్ 11.00, 2.00, 6.00, 9.00

గణేష్ - శంషాబాద్ 11.00, 2.00, 6.00, 9.00

సూపర్- బాలాపూర్ 11.00, 2.00, 6.00, 9.00

కళ్యాణి మూవీ మ్యాక్స్ - బోయిన్‌పల్లి 11.00, 2.00, 6.00, 9.00

విమల్- బాలానగర్ 11.00, 2.00, 6.00, 9.00

అంబ- మెహదీపట్నం 11.15, 2.15, 6.15, 9.15

వరంగల్ జిల్లా

రాధిక - వరంగల్
అశోక- హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
భవాని - కాజీపేట్
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాలపల్లి
లక్ష్మి - మరిపెడ
జయ డీలక్స్- పరకాల
రామకృష్ణ - తొర్రూర్
సన్‌సినిమా- కమలాపురం (ప్రారంభ చిత్రం)

ఖమ్మం జిల్లా

వినోద - ఖమ్మం
దుర్గ - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామ - మణుగూరు
శ్రీ దుర్గ - బోనకల్
జగదాంబ - వెంకటాపురం
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయి సుమన్ - అశ్వారావుపేట్
రఘు పిక్చర్ ప్యాలేస్ - చర్ల
మెహర్ రంగ - పస్ర

కరీంనగర్ జిల్లా

తిరందాజ్ - కరీంనగర్
న్యూ అశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్ల
వెంకటేశ్వర ఎసి - హుస్నాబాద్
వెంకటేశ్వర - కమాన్‌పూర్
శ్రీనివాస - పెద్దపల్లి
లక్ష్మి - మెట్‌పల్లి
లక్ష్మి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్- జమ్మికుంట
శ్రీ రాజ రాజేశ్వర- వేములవాడ

నిజామాబాద్ జిల్లా

విజయ - నిజామాబాద్
ప్రియా 35ఎంఎం - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్

మహబూబ్‌నగర్ జిల్లా

తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్
బాబా 70 - నారాయణపేట్
శ్రీనివాస - జడ్చర్ల
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
నేషనల్ - కల్వకుర్తి
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకట్రమణ - మక్తల్
శివసాయి - ఐజా
శ్రీసాయిరాం - అచ్చంపేట్

నల్గొండ జిల్లా

వెంకటేశ్వర- మిర్యాలగూడ 2K ప్రొజెక్షన్‌తో ప్రారంభ చిత్రం
కిశోర్- సూర్యాపేట్
వెంకటేశ్వర - కోదాడ
లక్ష్మి - యాదగిరిగుట్ట
భద్రాద్రి- భువనగిరి
శ్రీనివాస - చౌటుప్పల్
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
మల్లీశ్వరి - తిరుమలగిరి
సత్యనారాయణ - చండూర్
సాయిరాం - పోచంపల్లి

ఆదిలాబాద్ జిల్లా

మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
తిరుమల- సి.సి.నస్పూర్
మహేశ్వరి - బాన్సువాడ

మెదక్ జిల్లా

సినీమ్యాక్స్ - మెదక్
సీతారామ - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి
మహేశ్వరి - జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
శ్రీనివాస- దుబ్బాక
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
సువర్ణ - నారాయణఖేడ్

రంగారెడ్డి జిల్లా

సినీమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర - తాండూరు
శారద - పరిగి
సాయిబాబా- శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూరు జిల్లా

పద్మనాభ - రాయచూర్
కనకదుర్గ - గంగావతి
కొండాలి సంగమేశ్వర-సింధనూర్
శివె - కొప్పల్
అపర్ణ- మాన్వి

సంక్రాంతి శుభాకాంక్షలతో...

ఈ వారమే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35 MM A/C ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్

శివపార్వతి - కూకట్‌పల్లి

వెంకటాద్రి - దిల్‌సుఖ్‌నగర్

PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్
INOX ఐనాక్స్ MP MALL - కాచిగూడ
BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్
BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్
Cine Planet సినీప్లానెట్ - కొంపల్లి
Cinépolis సినీపోలిస్-కూకట్‌పల్లి
Cinépolis సినీపోలిస్-మల్కాజ్‌గిరి
Cinépolis మంత్రామాల్ -అత్తాపూర్
PVR పివిఆర్ - బంజారాహిల్స్
PVR పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్
PVR పివిఆర్ -పంజాగుట్ట
PVR పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి
MIRAJ మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ASIAN జిపిఆర్-కూకట్‌పల్లి
ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్
ASIAN రాధిక- కాప్రా
TIVOLI టివోళి - సికింద్రాబాద్
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
ASIAN షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్
ASIAN M CUBE - అత్తాపూర్
MULTIPLEX విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్
T² తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్

ASIAN LAXMIKALA CINEPRIDE లక్ష్మీకళ - మూసాపేట్

Cinetown MIYAPUR సినీటౌన్ - మియాపూర్

శ్రీకృష్ణ 70MM A/C- ఉప్పల్

మరియు మీ అభిమాన థియేటర్లలో

పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలి

- ప్రతి మండలానికి రూ.33 లక్షల నిధులు మంజూరు
- జడ్పీ చైర్‌పర్సన్ సునీతా రెడ్డి
- యాలాల మండల పరిధిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, నమస్తే తెలంగాణ: ప్రారంభించని పనులను వెంటనే పూర్తిచేయాలని జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ సునీతారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం యాలాల మండల పరిధిలోని పలు గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. అనంతరం వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. మండల పరిధిలోని మల్‌రెడ్డిపల్లి గ్రామంలో రూ.3 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డుకు ప్రారంభోత్సవం చేశారు. ఆ తరువాత సగంఖుర్ద్ గ్రామంలో రూ.2 లక్షలతో నిర్మించిన ప్రహరీ గోడకు ప్రారంభోత్సవం చేశారు. యాలాల మండల కేంద్రంలో రూ.3 లక్షలతో నిర్మించతలపెట్టిన సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన గావించారు. అనంతరం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ముఖ్యంగా మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ , పంచాయతీ రాజ్ పనులపై ఆరా తీశారు. మిషన్ కాకతీయ పనులలో భాగంగా మండల పరిధిలో 28 చెరువులకు ప్రతిపాదనలు పంపగా 1 చెరువు మాత్రమే మంజూరైందని డీఈఈ నీరజ తెలిపారు. మిగతా చెరువుల పునరుద్ధరణ కోసం వారం రోజుల్లో మంజూరు వస్తాయని డీఈఈ తెలిపారు.

మిషన్ భగీరథ పనులపై ఆరా తీయగా ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ శ్రీనివాస్‌ను అడుగగా డిసెంబర్ వరకు మెయిన్ పైపులైన్ పూర్తయిందని, వచ్చే జూన్ వరకు ప్రతి గ్రామానికి నీటిని అందించేందుకు పనులను చేపడుతున్నామని అన్నారు. అలాగే పంచాయతీ రాజ్ పనులపై ఆరా తీయగా మంజూరైన పనులలో ఒక్క ఐదు పనులు మినహా మిగత పనులు 25 పనులు వివిధ దశల్లో కొనసాగుతున్నాయని , మిగతా పనులు పూర్తయ్యాయని డీఈఈ గోపీనాథ్ తెలిపారు. పెండింగ్‌పనులను వెంటనే పూర్తిచేయించాలని లేకపోతే పనులను రద్దు చేయాలని పేర్కొన్నారు.

ప్రతి మండలానికి రూ.33 లక్షల నిధులను మంజూరు చేయడం జరిగిందని, అందుకు సంబంధించిన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని సూచించారు. సమావేశంలో సంగెంఖుర్ద్ గ్రామానికి చెందిన లబ్ధిదారులు గత 3 నెలలుగా పింఛన్ ఇవ్వడం లేదని ఛైర్‌పర్సన్‌తో మొరపెట్టు కున్నారు. అనంతరం మండల కేంద్రంలో ఉన్న బాక్వారం ఆంజనేయస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలను నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ సాయన్న గౌడ్, మాజీ ఎంపీపీ పురుషోత్తమరావు, పీఏసీఎస్ ఛైర్మన్ శ్రీనివాస్, మార్కెట్ కమిటీ వైస్‌ఛైర్మన్ అనంతయ్య, మండల రైతు సమితి కో ఆర్డినేటర్ సురేందర్‌రెడ్డి, యాలాల ఎంపీటీసీ రూపవతి, ఎంపీడీఓ సుధాకర్, సర్పంచ్‌లు నర్సమ్మ, హన్మంతు, విజయలక్ష్మితో పాటు వివిధ గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు,వివిద శాఖల అధికారులు పాల్గొన్నారు.



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ సునీతారెడ్డి



పింఛన్ రాలేదంటూ జడ్పీ చైర్మన్‌కు మొరపెట్టుకుంటున్న సంగెం గ్రామస్తులు